తెలంగాణ జాతీయ దినపత్రిక
ప్రజా మంటలు
సంపుటి : 4
సంచిక : 33
పేజీలు - 8
వెల- రూ 5 : 00
prajamantalu.com
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు



## ఆషాఢ బోనాలు ప్రారంభం



2లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## బంగారం వ్యాపారులపై ఐటి దాడులు

### దేశంలో పలుచోట్ల పెద్ద ఎత్తున సోదాలు

న్యూఢిల్లీ,జూన్22 : పెద్దమొత్తంలో బంగారం కొనుగోళ్లు, అమ్మకాలు జరిపే బులియన్ ట్రేడర్లు, జ్యూవెలర్లపై దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆదాయ పన్ను శాఖ అధికారులు దాడులు చేపట్టారు. అక్రమ లావాదేవీల ద్వారా వచ్చిన సొమ్మును గోల్డ్ ట్రేడర్లు రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడుతున్నారని ఆరోపణలున్నాయి. లక్నో, నోయిడా, ఢిల్లీ, కాన్పూర్, కోల్‌కతా వంటి పలు ప్రాంతాల్లోని వివిధ ప్రదేశాల్లో ఆదాయ పన్ను అధికారులు దాడులు నిర్వహించారు. కాన్పూర్‌లో ఇద్దరు వ్యాపార వేత్తల ఇండ్లను చుట్టుముట్టిన ఐటీ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బంగారం క్రయ విక్రయ లావాదేవీల ద్వారా ఆర్జించిన భారీ మొత్తాలను బులియన్ ట్రేడర్లు రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. బులియన్ ట్రేడర్లతో లావాదేవీలు నిర్వహించే రియల్ ఎస్టేట్ వ్యాపారుల నివాసాలపైనా ఐటీ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి.

## ఉత్తరాఖండ్‌లో లోయలో పడ్డ బస్సు

### ఘటనలో 9మంది దుర్మరణం



డెహ్రాడూన్, జూన్ 22: ఉత్తరాఖండ్‌లోని పితోర్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న బొలెరో వాహనం ప్రమాద వశాత్తు అదుపు తప్పి 500 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు. పోలీ సులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బాగే శ్వర్ జిల్లాలోని సామా నుంచి హోక్రాకు వెళ్తున్న బొలెరో ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మృతదేహాలను వెలికి తీశారు. మరో ఇద్దరు వ్యక్తులు గాయపడగా వారిని రక్షించి తేజం ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. మృతులు, క్షతగాత్రులుఆలయానికి బొలెరోవాహనంలోఆలయంలో పూజల కోసం బయలుదేరారు. సంఘటనాస్థలం వద్ద రోడ్డు అధ్వాన్నంగా ఉందని, దాంతో అదుపు తప్పి లోయలో పడి ఉంటుందని భావిస్తున్నారు.






# తెలంగాణలో అద్భుతమైన ప్రగతి

సంగారెడ్డి,జూన్22 : తెలంగాణ అద్భుతంగా పురోగమిస్తోందని.. ఇది ఇలాగే కొనసాగాలంటే మీ ఆశీర్వాదం కావాలని సిఎం కెసిఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో ఇంత అభివృద్ధి జరుగుతుందని అనుకోలేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నట్లుగా తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే.. ఆంధ్రాకు వెళ్లి వందెకరాలు కొనుగోలు చేయవచ్చని సీఎం కేసీఆర్ అన్నారు. సంగారెడ్డిలో సూపర్ స్పెషాలిటీ ఆసుప్రతికి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. పటాన్‌చెరులో రూ.183కోట్లతో నిర్మించనున్న 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని ఆసుపత్రి నిర్మాణానికి పునాదిరాయి వేశారు. కార్యక్రమంలో మంత్రి మంత్రి హరీశ్‌రావు, ఎంపీలు బీబీ పాటిల్, కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు మహిపాల్ రెడ్డి, క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, మానిక్ రావు, మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి , టీఎస్ఎంఐడీ సీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. 'ఒక్కటే మాట మనవి చేస్తున్నా. మోసపోతే.. గోసపడుతాం. ఏ ఉద్దేశంతో తెలంగాణను తెచ్చుకున్నమో.. దాన్ని బ్రహ్మాండంగా మిగతా 2లో..

- ఇక్కడ ఎకరం అమ్మితే..ఆంధ్రాలో వంద ఎకరాలు
- ఈ అభివృద్ధిని ఇలాగే ముందుకు తీసుకెళదాం
- మోసపోతే గోసపోతామని గుర్తించాలి
- పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాం
- మీ ఆదరణ ఇకముందూ కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా
- పటాన్‌చెరులో 200 పడకల ఆస్పత్రికి భూమిపూజ
- బహిరంగ సభలో సిఎం కెసిఆర్ ప్రజలకు పిలుపు

## తెలంగాణలోకి ప్రవేశించిన నైరుతి

- రానున్న రోజుల్లో భారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి




హైదరాబాద్,జూన్22 : తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. రాగల మూడురోజుల్లో ప్రాంతాలకు విస్తరించే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే ఐదు రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. శుక్రవారం నుంచి శనివారం వరకు భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో, శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యర్మాల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 25 నుంచి 26వ తేదీ వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల జిల్లాల్లో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. 26 నుంచి 27వ తేదీ ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని హెచ్చరించింది.

## బాలికపై బిఆర్ఎస్ నేత అత్యాచారం

నిజామాబాద్,జూన్22 : బోదన్ పట్టణంలో అభం శుభం తెలియని 13 ఏళ్ల బాలికపై బీఆర్ఎస్ నేత రవీందర్ అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలికపై గత కొంతకాలంగా రవీందర్ అత్యాచారం చేస్తున్నట్లు తెలిసింది. విషయం బయటపడడంతో బాధిత కుంటుంబాన్ని ఎమ్మెల్యే షకీల్ (ఓం ÷ారజీ॥) పరామర్శించారు. ఈ ఘటనకు కారకుడైన రవీందర్‌తో సహా మున్సిపల్ ఎ÷లోర్ లీడర్ రాధాకృష్ణను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇద్దరు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పోలీసులకు సూచించారు.

## తెలంగాణ అమరుల స్మారకం ప్రారంభం






- ~~ఉద్యమంలో అమరుల త్యాగాలు చిరస్మరణీయం~~
- తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా.. స్మారక చిహ్నం నిర్మాణం
- స్థైపం ప్రారంభోత్సవంలో సిఎం కెసిఆర్ వెల్లడి
- కొవ్వొత్తులతో ఘనంగా నివాళి

హైదరాబాద్,జూన్22 : తెలంగాణ ఉద్యమక్రమంలో తనను కలచివేసే ఘటన అమరుల త్యాగాలని సిఎం కెసిఆర్ అన్నారు. శాంతియుతంగా గాంధీ మార్గంలో ఉద్యమాన్ని నడిపిస్తున్న క్రమంలో అనూహ్యంగా ఈ ఘటనలు కలచి వేశాయని అన్నారు. తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా.. అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకొనేలా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. మొదటగా పోలీసులు అమరవీరులకు గన్ సెల్యూట్ నిర్వహించారు. ఆ తర్వాత అమరవీరులకు సీఎం కేసీఆర్, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. ఆ తర్వాత తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి,



అమర జ్యోతిని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ పర్యటనకు నాయకులు సహా విదేశీ ప్రతినిధులు ఎవరూ వచ్చినా సరే ముందు తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని సందర్శించేలా చేసి తర్వాత మిగతా కార్యక్రమాలు జరిపేలా సాంప్రదాయం తీసుకొస్తామని ప్రకటించారు. ప్రస్తుతం తనలో సంతోషం ఒక పాలు, విషాదం రెండు పాళ్లు ఉందని అన్నారు. ఉద్యమ సమయంలో మిగతా 2లో..

## ప్రజానాడి




## అమరుల త్యాగఫలమే తెలంగాణ

- కొయ్యగుట్ట అమరవీరుల స్థూపం వద్ద స్పీకర్ నివాళి
- తొలి ఉద్యమంలో తానూ లాఠీ దెబ్బలు తిన్నానన్న పోచారం
- అమరుల కుటుంబాలను సన్మానించిన స్పీకర్



కామారెడ్డి,జూన్22 : అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణలో ప్రగతి సాధ్యమైందని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున 'తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం' జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణ పరిధిలోని కొయ్యగుట్ట అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమం కోసం అమరులైన శ్యామకూర శంకర్ (సోమేశ్వరం గ్రామం), హరిబాబు (కొత్తాబాది గ్రామం) కుటుంబసభ్యులను సభాపతి సన్మానించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ.. అమరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్ర ప్రగతి అన్నారు. ఎంతో మంది పోరాటం, బలిదానాలతో వచ్చిన తెలంగాణను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆషామాషీగా రాలేదు. దశాబ్దాల పోరాటం, వందలాది మంది యువత బలిదానాలతో ఏర్పడింది. 1969లో జరిగిన తొలి తెలంగాణ ఉద్యమంలో మిగతా 2లో..

## పోలీస్ శాఖలో పదోన్నతులు

### 141 మంది సీఐలకు డీఎస్పీలుగా ప్రమోషన్లు

హైదరాబాద్,జూన్22 : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పోలీస్‌శాఖలో పదోన్నతుల జాతర కొనసాగుతున్నది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐ నుంచి సీఐ, డీఎస్పీ నుంచి అడిషనల్ ఎస్పీ, అడిషనల్ ఎస్పీ నుంచి ఎస్పీ ప్రమోషన్లు వచ్చాయి. ఇదే క్రమంలో సీఐ నుంచి డీఎస్పీ ప్రమోషన్లు కూడా వచ్చేశాయి. ÷ూష్ట్ర వ్యాప్తంగా 141 మంది సీఐలకు డీఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్రం హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. డీఎస్పీలుగా ప్రమోషన్లు పొందిన వారందరికీ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రాష్ట్ర హోం మంత్రి మహముద్ అలీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు డీజీపీ అంజనీ కుమార్. మొత్తంగా కొంతకాలంగా ఎదురుచూస్తున్న సీఐల పదోన్నతుల కల నెరవేరింది.

## పోలీస్ కస్టడీకి కెపి చౌదరి

హైదరాబాద్,జూన్22 : డ్రగ్స్ కేసులో సినీ నిర్మాత కేపీ చౌదరిని పోలీస్ కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. డ్రగ్స్ కేసులో సైబారాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇవాళ్టితో కేపీ చౌదరి కస్టడీ ముగియనుంది. సినిమా వాళ్లతో లింకులు ఏమైనా ఉన్నాయా? అన్న కోణంలో పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు. గోవా నుంచి తీసుకొచ్చిన 100 ప్యాకెట్ల కొకైన్‌లో 90 ప్యాకెట్లను మాత్రమే పోలీసులు సీజ్ చేశారు. మరో 10 ప్యాకెట్లు ఎవరికి అమ్మారన్న దానిపై పోలీసులు కూపీలాగుతున్నారు. కేపీ చౌదరి అరెస్ట్‌తో సినీ డ్రగ్స్ లింక్స్ తెర మీదకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు సెలబ్రిటీల్లో గుబులు మొదలైంది. ఇదిలా ఉంటే కేపీ చౌదరి కార్లను పోలీసులు సీజ్ చేశారు.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొని నేను లాఠీ దెబ్బలు తిన్నా. అప్పుడు ఆంధ్రా పాలకులు తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేయడానికి కఠినంగా వ్యవహరించారు. ఆంధ్రా ప్రాంతం నుంచి పోలీసులను రప్పించారు. ఆనాటి కాల్పుల్లో 369 మంది యువకులు చనిపోయారు. నేనప్పుడు హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ దగ్గరగల నాగార్జున ఇంజినీరింగ్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతున్నా. మా కాలేజీకి చెందిన ఏడుగురు విద్యార్థులం ఆందోళన చేస్తుంటే పోలీసు కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో నా పక్కన నిలబడిన సహ విద్యార్థి చనిపోయాడు. నాతో సహా ఆరుగురిని పోలీసులు స్టేషన్‌లో వేసి, బట్టలు విప్పి ఎనిమిది రోజులు కొట్టారు. అంతా ఆంధ్రా పోలీసులే. పాచి పోయిన తిండి పెట్టారు. బూతులు తిట్టారు. ఇంకా కొడితే చచ్చిపోతామని ఎనిమిది రోజుల తర్వాత నడవలేని పరిస్థితిలో ఉన్న మమ్మల్ని రోడ్డు మీదకు తోశారు' అని పోచారం చెప్పారు. 'ఒళ్లంతా నొప్పులతో, ఆకలితో దిక్కుతోచక తెలిసిన వారి సహాయంతో ఊరికి చేరుకున్నాం. ఆనాటి ఆంధ్రా పాలకులు అంత కఠినంగా వ్యవహరించారు. అయినా ఉద్యమం కొనసాగింది. ఉద్యమానికి మద్దతుగా ఇంజినీరింగ్ చదువు మద్యలోనే వదిలేసి ఊరికి వచ్చి వ్యవసాయం చేసుకున్నా. నాడు ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న పరిస్థితుల్లో మఱ్రి చెన్నారెడ్డి లాలూచీపడి నాటి ప్రధాని ఇందిరాగాంధీకి లొంగిపోయాడు. ఆయన పెట్టిన తెలంగాణ ప్రజా సమితి పార్టీ తరఫున గెలిచిన 11 మంది ఎంపీలు కూడా పార్టీ మారారు. అంతటితో తెలంగాణ తొలి ఉద్యమం ఆగిపోయింది. తిరిగి 2001లో కేసీఆర్



నాయకత్వంలో మలిదశ ఉద్యమం మొదలైంది. బషీర్ బాగ్ కాల్పుల్లో ఆరుగురు రైతులు చనిపోయిన తరువాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమం వైపు మళ్లారు. నేడు అమరవీరుల స్మారకం నిర్మించిన ప్రదేశంలో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీకి చెందిన జలదృశ్యంలో కొంతమంది పెద్దలతో సమావేశం జరిపిన కేసీఆర్ మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించారు' స్పీకర్ తెలిపారు. ఉద్యమంలో భాగంగా 2009లో అమరణ నిరాహారదీక్ష చేస్తున్న కేసీఆర్ చనిపోతాడని సమాచారం ఢిల్లీకి చేరింది. ఆ భయంతో తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ ప్రకటించారు. మళ్ళీ మాట వెనక్కి తీసుకున్నారు. ఈ సందర్భంలోనే విద్యార్థులు నిరాశతో ఆత్మ బలిదానాలు చేసుకోవడం మొదలైంది. తెలంగాణ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే చూస్తూ ఊరుకోలేకపోయా. తెలుగుదేశం పార్టీని వీడాలని నిర్ణయం తీసుకున్నా. 2011లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి, శాసనసభ్యత్వానికి రాజీనామా చేశా. మీ అందరి మద్దతు, ఆశీర్వాదంతో ఉప ఎన్నికల్లో ÷ఖా పార్టీ నుంచి యాభై వేల ఓట్ల మెజారిటీతో గెలిచా. ఇప్పుడు హైదరాబాద్‌లో రూ. 150 కోట్లతో అమరవీరుల స్మారకం నిర్మించారు. ఈ రోజు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. హైదరాబాద్‌కు వచ్చే దేశ, విదేశాలకు చెందిన వారు అమరవీరుల స్మారకాన్ని సందర్శించి వారి త్యాగాల గురించి తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు' అని పోచారం పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్రా పాలకులు తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేశారు. ప్రభుత్వ పథకాలలో కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడ్డారు. ఒక్క బాన్సువాడ మండలంలోనే 2,728 ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించామని చెప్పి దోచుకుతిన్నారు. నాటి పాలకులు నిర్మించామని కాగితాల మీద రాసుకున్న ఇందిరమ్మ ఇళ్ళు ఎక్కడా లేవు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మేం కడుతున్న డబుల్ బెడ్ రూం ఇళ్ళు అందరికీ అగుపడు తున్నాయి. వ్యవసాయ రంగంలో తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాదించింది. ధాన్యం ఉత్పత్తి 36 లక్షల టన్నుల నుండి 3 కోట్ల టన్నులకు పెరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టే ఈ అభివృద్ధి సాధ్యపడింది. అమరుల త్యాగాలను స్మరించుకుని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా ఉంచాలి. తెలంగాణ సుభిక్షంగా ఉండాలి. అప్పుడే అమరుల ఆత్మ శాంతిస్తుంది' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఅఅః చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు డి అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అద్భుతమైన ప్రగతి

సంతోషం ఒక పాలు, విషాదం రెండు పాళ్లు ఉందని అన్నారు. ఉద్యమ సమయంలో కార్యాచరణ కోసం తాము పిడికెడు మంది కలిసి ఐదారు గంటల పాటు చర్చలు చేసినట్లుగా గుర్తు చేసుకున్నారు. 1966లో ఖమ్మం నుంచి ఆజన్మ తెలంగాణ వాది అయిన ప్రొఫెసర్ జయశంకర్ ఎక్కడా వెనకడుగు వేయలేదని అన్నారు. అనేక అపవాదులు, హింస, పోలీసుల కాల్పులు ఎన్నో తెలంగాణ చరిత్రలో ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆఫీసు జలదృశ్యం సమీపంలో ఉంటే అప్పటి ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించి సామాన్లు బయట పెట్టించి వెళ్లగొట్టిందని గుర్తు చేశారు. అందుకే పట్టుబట్టి, అదే ప్రదేశంలో అమరవీరుల స్తూపం నిర్మించాలని సంకల్పించామని అన్నారు. తెలంగాణ కోసం తాము, తమ పార్టీ నేతలు ఎన్నోసార్లు రాజీనామాలు చేశామని గుర్తు చేసుకున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యే, మంత్రి పదవులుకు రాజీనామా చేశామని చెప్పారు. తెలంగాణ పోరాటంలో హింస జరగకుండా తమ శక్తిమేర చూశామని, కానీ భావోద్వేగాలు పిల్లల్ని ఆపలేకపోయాయని అన్నారు. ఉద్యమ సమయంలో ఆంధ్రా పాలకులు తనపై చేసిన దాడి ప్రపంచంలో ఏ రాజకీయ నాయకుడిపైన కూడా జరిగి ఉండదని చెప్పారు. తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ఉద్యమానికి బయల్దేరామని గుర్తు చేసుకున్నారు.' కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అని ముందుకు వెళ్లా. నిమ్స్‌లో దీక్షలో ఉంటే.. నన్ను డాక్టర్లు కూడా భయపెట్టారు. అన్నీ తట్టుకొని నిలబడ్డా. జేఏసీ మిత్రులు అందరి ఆందోళనకు ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి పార్లమెంటులో చర్చ జరిగింది. మొత్తం దేశ రాజకీయ వ్యవస్థ కదిలి తెలంగాణ ఇస్తామని ప్రకటన వచ్చింది. ఒక్క రక్తపు చుక్క కారకుండా తెలంగాణ సాధించుకోవాలనే ఆశయం నెరవేరలేదు. ఈ విషయం నన్ను బాగా బాధ పెట్టిందని కెసిఆర్ అన్నారు. అంతకుముందు సభలో దాదాపు 10 వేల మంది క్యాండిల్ లైట్స్ ప్రదర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు సహా ఇతర ప్రజా ప్రతినిధులు అందరూ కొవ్వొత్తులను ప్రదర్శించారు.

# మెడికల్ పిజి సీట్ల అమ్మకాలపై ఆరోపణలు

## మెడికల్ కాలేజీల్లో రెండోరోజూ సోదాలు

హైదరాబాద్,జూన్22 : రాష్ట్రంలోని పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో రెండోరోజూ ఈడీ సోదాలు కొనసాగాయి. హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్‌లోని మెడికల్ కాలేజీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులు చేపట్టారు. ఆయా కళాశాలల యాజమానుల ఇండ్లు, కార్పొరేట్ కార్యాలయాల్లోనూ తనిఖీలు కొనసాగించారు. పీజీ సీట్లు బ్లాక్ చేసి అధిక డబ్బులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు రావడంతో సోదాలు చేస్తున్నారు. మల్లారెడ్డి మెడికల్ కాలేజీతోపాటు ఎల్బీనగర్‌లోని కామినేని మెడికల్ కాలేజీ, ఎస్వీఎస్, ప్రతిమ, డెక్కన్, మహేందర్‌రెడ్డి మెడికల్ కాలేజీ, ఎంఎన్‌ఆర్ మెడికల్ కాలేజీ, మెడిసిటీ మెడికల్ కాలేజీల్లో బుధవారం అర్ధరాత్రి వరకూ ఈ సోదాలు కొనసాగాయి. కాగా, హైదరాబాద్‌లోని కామినేని దవాఖానలో తనిఖీలు ముగినట్లు సమాచారం. సోదాల్లో భాగంగా ఈడీ అధికారులు బృందాలుగా విడిపోయి ఆయా కళాశాలలకు చెందిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు కాలేజీలకు చెందిన కీలక పత్రాలను, కంప్యూటర్ హార్డ్‌డిస్క్‌లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈడీ సోదాల నేపథ్యంలో ఆయా వైద్యకళాశాలలు, వాటి దవాఖానల వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అత్యవసర రోగులను తప్ప మరెవరినీ లోపలికి అనుమతించలేదు.

# అమెరికాలో మోడీ యోగాసనాలు

## ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించిన దిగ్విజయ్ సింగ్

న్యూఢిల్లీ,జూన్22 : అల్లర్లతో మణిపూర్ అట్టుడుకుతూ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో యోగాసనాలు వేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ మండిపడ్డారు. పాక్‌కు చెందిన లష్కరే ఉగ్రవాది, 2008 ముంబై దాడుల నిందితుడు సాజిద్ మిర్‌ను గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించే ప్రతిపాదనను చైనా మోకాలడ్డుతుంటే ప్రధాని మోదీ విదేశీ పర్యటనలో బిజీగా గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. రోమ్ తగలబడుతుంటే నీరో ఫిడేల్ వాయించిన ఘటనను ఇది గుర్తుకు తెప్పిస్తోందని ట్విట్టర్ వేదికగా దిగ్విజయ్ సింగ్ మోదీపై విమర్శలు గుప్పించారు. మణిపూర్ అల్లర్లలో ఇప్పటివరకూ 100 మందికి పైగా మరణించారని, ఇప్పటికీ రాష్ట్రంలో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా ప్రధాని మోదీ దాల్చారని, మణిపూర్ భగ్గుమంటుంటే అమెరికా పర్యటనకు వెళ్లారని కాంగ్రెస్ ఆక్షేపించింది.గత తొమ్మిదేండ్లుగా ప్రధాని పనితీరు పేలవంగా ఉందని, అందుకే మోదీ తనను మార్కెటింగ్ చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అద్వానీ చెప్పినట్టు మోదీ గొప్ప ఈవెంట్ మేనేజర్ అని దిగ్విజయ్ వ్యాఖ్యానించారు.గత తొమ్మిదేండ్లలో తనను తాను గొప్పగా ప్రమోట్ చేసుకోవడం మినహా అన్ని రంగాల్లో ఆయన విఫలమయ్యారని అన్నారు. మణిపూర్ మండుతుంటే ప్రపంచ దర్శనానికి బయలుదేరిన ప్రధాని గురించి ఏం చెబుతామని మరో ట్వీట్‌లో దిగ్విజయ్ సింగ్ ప్రశ్నించారు. కాగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ బుధవారం న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో యోగా వేడుకల్లో పాల్గొన్నారు.

# అమరుల స్మారకం ప్రారంభం

కార్యాచరణ కోసం తాము పిడికెడు మంది కలిసి ఐదారు గంటల పాటు చర్చలు చేసినట్లుగా గుర్తు చేసుకున్నారు. 1966లో ఖమ్మం నుంచి ఆజన్మ తెలంగాణ వాది అయిన ప్రొఫెసర్ జయశంకర్ ఎక్కడా వెనకడుగు వేయలేదని అన్నారు. అనేక అపవాదులు, హింస, పోలీసుల కాల్పులు ఎన్నో తెలంగాణ చరిత్రలో ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆఫీసు జలదృశ్యం సమీపంలో ఉంటే అప్పటి ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించి సామాన్లు బయట పెట్టించి వెళ్లగొట్టిందని గుర్తు చేశారు. అందుకే పట్టుబట్టి, అదే ప్రదేశంలో అమరవీరుల స్తూపం నిర్మించాలని సంకల్పించామని అన్నారు. తెలంగాణ కోసం తాము, తమ పార్టీ నేతలు ఎన్నోసార్లు రాజీనామాలు చేశామని గుర్తు చేసుకున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యే, మంత్రి పదవులుకు రాజీనామా చేశామని చెప్పారు. తెలంగాణ పోరాటంలో హింస జరగకుండా తమ శక్తిమేర చూశామని, కానీ భావోద్వేగాలు పిల్లల్ని ఆపలేకపోయాయని అన్నారు. ఉద్యమ సమయంలో ఆంధ్రా పాలకులు తనపై చేసిన దాడి ప్రపంచంలో ఏ రాజకీయ నాయకుడిపైన కూడా జరిగి ఉండదని చెప్పారు. తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ఉద్యమానికి బయల్దేరామని గుర్తు చేసుకున్నారు.' కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అని ముందుకు వెళ్లా. నిమ్స్‌లో దీక్షలో ఉంటే.. నన్ను డాక్టర్లు కూడా భయపెట్టారు. అన్నీ తట్టుకొని నిలబడ్డా. జేఏసీ మిత్రులు అందరి ఆందోళనకు ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి పార్లమెంటులో చర్చ జరిగింది. మొత్తం దేశ రాజకీయ వ్యవస్థ కదిలి తెలంగాణ ఇస్తామని ప్రకటన వచ్చింది. ఒక్క రక్తపు చుక్క కారకుండా తెలంగాణ సాధించుకోవాలనే ఆశయం నెరవేరలేదు. ఈ విషయం నన్ను బాగా బాధ పెట్టిందని కెసిఆర్ అన్నారు. అంతకుముందు సభలో దాదాపు 10 వేల మంది క్యాండిల్ లైట్స్ ప్రదర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు సహా ఇతర ప్రజా ప్రతినిధులు అందరూ కొవ్వొత్తులను ప్రదర్శించారు. ఆ తర్వాత ఆరుగురు అమరుల కుటుంబాలను సన్మానించారు.

# తెలంగాణలో ఇంటింటికీ బిజెపి కార్యక్రమం

- ప్రజల్లోకి వెళ్లిన బిజెపి నేతలు,కార్యకర్తలు
- కాంగ్రెస్,బిఆర్ఎస్ ఒక్కటేనన్న కిషన్ రెడ్డి
- బిజెపి ఎవరితోనూ పొత్తు పెట్టుకోదన్న బండి

హైదరాబాద్,జూన్22 : రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నుంచి ఇంటింటికీ బీజేపీ కార్యక్రమానికి కమలం పార్టీ శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకేరోజు 35 లక్షల కుటుంబాలను బీజేపీ నేతలు, కార్యకర్తలు కలవనున్నారు. అధ్యక్షుడు బండి సంజయ్ మొదలు పోలింగ్ బూత్ అధ్యక్షుల వరకు ప్రతి ఒక్క కార్యకర్త ఇంటింటికీ బీజేపీ పేరుతో జనంలోకి వెళ్లనున్నారు. ఒక్కో కార్యకర్త తమ పరిధిలోని పోలింగ్ బూత్‌లో కనీసం వంద కుటుంబాల వద్దకు వెళ్లి నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనను వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా కరీంనగర్ లోని 57వ డివిజన్, 173వ పోలింగ్ బూత్‌లోని ప్రజలను బండి సంజయ్ కలవనున్నారు. అంబర్‌పేట, నాంపల్లి, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో మోదీ తొమ్మిదేళ్ళ పాలనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రజలను కలవనున్నారు. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటింటికీ కార్యక్రమంలో ఎంపీ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా అంబర్‌పేటలో పాల్గొన్న కిషన్



రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపిస్తే బీఆర్ఎస్‌లో చేరుతారన్నారు. బీజేపీతోనే తెలంగాణలో ప్రజాస్వామ్య ప్రభుత్వం సాధ్యమవుతుందన్నారు. మోదీ నాయకత్వంలో దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉంటుందన్నారు. అవినీతి పార్టీలు ఏకమైతే దేశం కుక్కలు చింపిన విస్తరవుతుందన్నారు. బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ.. ఈ రోజు ఓ కుటుంబం పాలైందన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబం వేల కోట్ల ప్రజల డబ్బును దోచుకొని మళ్లీ ఏలాలనుకుంటోందన్నారు. భూములు, బిల్డింగ్‌లు కొనాలనుకుంటున్నారన్నారు. తెలంగాణ అవినీతిమయం అయిందని.. కల్వకుంట్ల కుటుంబంపాలైందన్నారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీనే నిలబడుతుందన్నారు. బీఆర్ఎస్‌తో బీజేపీ ఇప్పటి వరకూ పొత్తు పెట్టుకోలేదని కిషన్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొన్నారు. తెలంగాణలో బీజేపీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదని... ఒంటరిగా పోటీ చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం జిల్లాలోని 57వ డివిజన్‌లో బండి సంజయ్ పర్యటించారు. 9 ఏళ్ల మోదీ పాలనను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ మేరకు నెరవేర్చారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ జిమ్మిక్కులు చేస్తున్నారన్నారు. నువ్వు కట్టిన ఇళ్ళు ముడితే కూలిపోతున్నాయని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బీఆర్ఎస్‌కు వేసినట్లే అని అన్నారు. నేను బీఆర్ఎస్ సపోర్ట్‌తో గెలిస్తే.. మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ ఎలా గెలిచారని అంటూ ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్ కు అసలు డిపాజిట్ వచ్చిందా అని అడిగారు. కాంగ్రెస్ మునిగిపోయే నావా అని బండి సంజయ్ పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపి సోమం బాపూరావు పాల్గొన్నారు. మోడీ వల్నే దేశం పటిష్టింగా ఉందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటేనని అన్నారు. ఆ పార్టీలను నమ్మితే మునగడం ఖాయమని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఆయన కరపత్రాలు పంపిణీ చేశారు.

# గోల్కొండలో ఆషాఢ బోనాలు ప్రారంభం

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు
- ప్రత్యేక ఆకర్షణగా పోతురాజులు, భాజా భజంత్రీలు, శివసత్తుల పూనకాలు

హైదరాబాద్,జూన్22 : గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ఆషాడమాసం బోనాలు గురువారం ప్రారంభమయ్యాయి. మొదటి బోనం గోల్కొండ కోట పైన జగదాంబ మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే నేడు ప్రభుత్వం తరపు నుంచి పట్టు వస్త్రాలను.. బంగారు బోనాన్ని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డి, మొహమ్మద్ అలీ సమర్పించారు. బోనాలలో పోతురాజులు, భాజా భజంత్రీలు, శివసత్తుల పూనకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఊరేగింపును ప్రారంభించారు. లంగర్ హౌస్ నుంచి రథం, తొట్టెల ఊరేగింపు ప్రారంభమై గోల్కొండ కోటలోని జగదాంబ ఆలయం వరకు కొనసాగింది. ఉత్సవ విగ్రహాలకు ఆలయ కమిటీ సభ్యులు, ప్రధానార్చకుల ఇంట్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ పండుగల్లో ఒకటైన బోనాల పండుగను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా




ప్రకటించిందన్నారు. బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. 2014 నుంచి 2022 వరకు బోనాల నిర్వణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.78.15 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ నిధులను ప్రతీ సంవత్సరం 3,033 ఆలయాలకు పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. బోనాల పండుగకు ముందు తొలకరి పలకరింపు శుభసూచకంగా భావిస్తున్నామన్నారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అకాంక్షించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు బోనాల వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ.15కోట్లను కేటాయించిందన్నారు. దేవాయదాశాఖ పరిధిలోని ఆలయాలతో పాటు పరిధిలోని లేని ఆలయాలకు సైతం ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు. మహంకాళి జగదంబికా జాతర బోనాల ఉత్సవాలు ఘనంగా ఈ రోజు ప్రారంభం అవుతున్నాయన్నారు. అంగరంగ వైభవంగా తెలంగాణ నడి బొడ్డున జగదంబికా అమ్మవారి బోనాలు నిర్వహిస్తున్నామన్నారు. బోనాలు పండుగ అంటే తిని తాగుడు పండుగ అని తలసాని అన్నారు.సికింద్రాబాద్.. లాల్ దర్వాజ్ హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు జరుగుతాయన్నారు. తెలంగాణ ఆధ్వర్యంలో నిన్న ఢిల్లీలో బోనాలు జరిగాయని తలసాని వెల్లడించారు. తెలంగాణ వచ్చాక రాష్ట్ర పండుగగా బోనాలు జరుపుకుంటామన్నారు. బోనాలు.. తొ÷-టటెలు.. గటాల ఊరేగింపు.. రేపు ఫలహారం బండి., గట్టం.. వంటివి నిర్వహించనున్నారు. భారత దేశంలో హిందువుల గురించి మాట్లాడుతారు కానీ హిందువుల పండుగలకు సహకరించేది కేసీఆరేనన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి అందరూ సహకరించాలన్నారు. అన్ని శాఖల సమన్వయతో బోనాల జాతర నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్టం ఏర్పడక ముందు అతి తక్కువ మంది తో గోల్కొండ జగదంబికా అమ్మవారి జాతర జరిగేదన్నారు. కానీ ఇప్పుడు లక్ష మందికి పైగా పాల్గొంటున్నారని తలసాని అన్నారు.

# యాదాద్రిలో కుండపోత వర్షం

తడిసి ముద్దయిన దర్శనానికి వచ్చిన భక్తులు

యాదాద్రి భువనగిరి,జూన్22(ఆర్ఎన్ఎ): యాదాద్రిలో భారీ వర్షం కురిసింది. రుతపవనాల ఆగమనం తరవాత యాదాద్రిని మేఘం పలకరించింది. దంచికొట్టిన వానతో ఆయలన పరిసరాలు వాననీటిలో నిండాలి. దర్శనానికి వచ్చే భక్తులలు వానలో తడిసి ముద్దయ్యారు. శ్రీ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు మాత్రం అడుగాడుగున అసౌకర్యాలు కలుగుతున్నాయని భక్తులు తెలుపుతున్నారు. గురువారం మధ్యాహ్నం కురిసన వర్షంతో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు పిల్లపాపలతో కొండపైకి వెళ్లడానికి, అపై దర్శనం చేసుకోవడానికి వెళ్లిన భక్తులకు ఏక్కడ నిలువ నీడలేకపోవడంతో ఉరుకులు పరుగులతో వర్షంలో తడుస్తు శ్రీ లక్ష్మీనరసింహుడిని దర్శించుకున్నారు. ఏంతో దూర ప్రాంతాల నుంచి శ్రీ స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడవలసి వస్తుందని భక్తులు అంటున్నారు. దర్శన క్యూలైన్లలో కూడ వర్షపు నీటితో భక్తులు తడవక తప్పడలేదంటున్నారు. శ్రీ వారి దర్శనార్ధం కొండకింద తమ వాహనాలు పార్క్ చేసుకొని ఉచిత బస్సు ద్వార కొండపైకి వెళ్లిన భక్తులకు వర్షం తో వచ్చిన వరద నీటితో పార్కింగ్‌లో ఉన్న తమ వాహనాలు, కార్లు, ఆటోలు వరద నీటలో ఉండటం చేసి భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీటిలో మునిగిన వహనాలవద్దకు వెళ్లలేక, అక్కడి నుంచి వాహనాలు తీయలేక భక్తులు దేవుడ ఏంటి తిప్పలు అంటూ బాదపడ్డారు. వర్షం వచ్చినప్పుడల్ల ఏదో ఒక్క సమస్యలతో భక్తులు ఇబ్బందులు పడుతున్న ఆలయ అధికారులు సమస్యలను పరిష్కరించడంలో విపలం అవుతున్నరని, ఆదాయం ఒక్కటే మార్గంగా ఆలయ అధికారుల తీరు కనబడుతుందని భక్తులు, స్థానికులు అంటున్నారు.



# తెలంగాణలో అద్భుతమైన ప్రగతి

ఒకగాడిలో పెట్టుకొని ఆర్థికపరంగా ముందుకెళుతున్నాం.పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నాం. కేసీఆర్ కిట్ ఎలా ఉంటుందో చూశారు. హరీశ్‌రావు ఆరోగ్యమంత్రిగా వచ్చాక వైద్యరంగం కొత్త పరుగులు పెడుతున్నది. కేసీఆర్ కిట్ కాదు.. మహిళలు గర్భిణులగా ఉన్నప్పుడే పుట్టబోయే బిడ్డ, తల్లి ఇద్దరు ఆరోగ్యంగా ఉండాలని న్యూట్రిషన్ కిట్‌ను తీసుకువచ్చారని అన్నారు. హైదరాబాద్‌కు వెళ్లే గాంధీ, ఉస్మానియా, నిలోఫర్ తప్ప మరొకటి లేకుంటే. అద్భుతమైన ఐదు కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రులు తీసుకువస్తున్నాం. ప్రభుత్వరంగంలోనే 17వేల బెడ్స్ ఉంటే.. ప్రస్తుతం 50వేల బెడ్స్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. అదేవిధంగా పత్రి బెడ్‌కు ఆక్సిజన్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. దగ్గరలోని ఇస్నాపూర్‌లోనే 500 టన్నుల ఆక్సిజన్ తయారుచేసే యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నాం. ఎవరినో అడుగకుండా మన ఆక్సిజన్ మనమే తీసుకునే విధంగా పెట్టుకున్నాం. కొనసాగుతున్న ఈ రాష్ట్ర ప్రగతి ఇదే విధంగా మళ్లీ ముందు కొనసాగాలంటే.. నిన్నా మొన్న 20 రోజుల నుంచి కార్యక్రమాలు చేశారో.. అలాగే రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని దీవించినట్లయితే బ్రహ్మాండమైన అభివృద్ధిని చేసుకుందాం అని అన్నారు. దీనికి మీరంతా కలసి నడవాలని అన్నారు. కావాల్సిన పనులన్నీ చాలా గొప్పగా చేసుకొని ముందుకెళ్దాం. ఈ రాష్ట్రం ఇంత త్వరలో ఇంత బాగైతుందని ఎవరూ ఊహించలేదు. తెలంగాణ ఏర్పడకూడదని అని మాట్లాడినటు వంటి పెద్దలే.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే గతంలో ఆంధ్రాలో ఎకరం అమ్మితే తెలంగాణలో ఐదారెకరాలు కొనుక్కుందుము.. ఇప్పుడు తెలంగాణలో ఒకరం అమ్మి ఆంధ్రాలో 50 ఎకరాలు కొనుకుంటున్నరని చంద్రబాబు నాయుడే చెప్పారు. అంటే విషయం తారుమారైంది.. మంచి నాయకత్వం, మంచి ప్రభుత్వం ఉంటే అన్నీ సాధ్యమే. తెలంగాణ భూములధరలు ఎలా పెరిగాయో తెలుసు. తెలంగాణ కోసం కొట్లాడుతున్నప్పుడు సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లావారిని సమైక్య శక్తులు కన్ఫ్యూజ్ చేశాయి. తెలంగాణ వస్తే భూముల ధరలు పడిపోతాయని చెప్పారని గుర్తు చేశారు. కానీ, పటాన్‌చెరువులో ఇవాళ ఎకరం భూమి ధరం ఎంత? ఆ రోజు ఎంత ఉండే? ఇప్పుడు రూ.30కోట్లు పలుకుతున్నది. రూ.30కోట్లు పలికితే చంద్రబాబు అన్నట్లుగా ఆంధ్రాకు వెళ్లి వంద ఎకరాలు కొనుగోలు చేయవచ్చు. ఇక్కడి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బాగా పనిచేస్తున్నారు. ఆయనను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని



అన్నారు. ఇంకా నేను కలలుగన్న బంగారు తెలంగాణ సాకరమై తీరుతుంది. మనకు నిజాయితీ, చిత్తశుద్ధి ఉంది కాబట్టి.. ప్రజలను మంచిగా చూసుకోవాలనే తపన ఉంది కాబట్టి ముందుకెళ్తున్నాం. తెలంగాణ అమరవీరులను స్మరించుకోవాలి. జీవితా లను అర్పించడం కంటే గొప్పత్యాగం మరొకటి ఉండ దు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను ధారబోసి త్యాగాలు చేశారు కాబట్టి.. దశాబ్ది ఉత్సవాల ముగింపు లో వారందరినీ తలచుకోవడం మనందరి కర్తవ్యం' అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అందరికీ కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం

నర్మెట్ట జూన్ 22 (ప్రజామంటలు): మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా ఒకేరోజు దాదాపుగా 35 లక్షల కుటుంబాలతో బిజెపి నాయకులు మమేకం అయ్యారు. అందులో భాగంగా నర్మెట్ట మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ప్రతి బిజెపి నాయకుడు తమ తమ బూతులలో దాదాపుగా వంద కుటుంబాలను కలవడం జరిగింది. అందులో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు దరావత్ రాజు నాయక్ నర్మెట్ట మండల కేంద్రంలోని 166వ బూత్ లో మరియు తన స్వగ్రామం రత్న తండాలోని (ఇప్పలగడ్డ) 170 వ బూత్ పాల్గొని కార్యకర్తలతో కలిసి 9 సంవత్సరాల పాలనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనపై ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించి పాంప్లెట్స్, డోర్ స్టిక్కర్లు అతికించడం మరియు 9090902024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పియడం జరిగింది. అనంతరం బిజెపి నర్మేట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ మాట్లాడుతూ.... పేద ప్రజల కోసం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఉచిత రేషను కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా మూడు కోట్ల పేద కుటుంబాలకు పక్కా ఇల్లు నిర్మించినది 12 కోట్ల మంది రైతులకు ఏడాదికి 6000 రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ఎరువులకు పెద్ద ఎత్తున సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నది. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 90% నిధులు గ్రామాల అభివృద్ధికి అందజేస్తున్నది. ప్రపంచంలోనే అత్యంత భారీ టీకా కార్యక్రమం ద్వారా 220 కోట్లు పైన కరోనా టీకా డోసులు అందజేసినారు. 7 లక్షల వరకు ఆదాయ పన్ను పూర్తి పన్ను రాయితీ, మరియు పేదలకు ఉచిత గ్యాస్ లు అందజేసినారు. తొమ్మిది సంవత్సరాల్లో సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పని పనిచేస్తుంది, అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంతవరకు పేదలకు పక్కా గృహాలు నిర్మించలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు, రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేదు, తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వాసించట్లేదు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షుడు బిజెపి జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, బూత్ అధ్యక్షుడు ప్రభాకర్, జాంగిర్, ఆంజనేయులు, చెవుల రాజు, బిజెపి నాయకులు మధు, సంపత్, శ్రీనివాస్, మధు, రవి, రాజు కిషోర్, సురేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమాలకు అడ్డా జగిత్యాల మున్సిపాలిటీ

### బిజెపి ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణ హరి



జగిత్యాల జూన్ 22 (ప్రజామంటలు): మునిసిపల్ లో డీజిల్ డీజిల్ బిల్లులు విపరీతంగా పెట్టడం జరిగింది గతంలో ఏడు ఎనిమిది లక్షలు ఉన్న బిల్లులు ఈరోజు 10 లక్షల వరకు చూపెట్టడం విడ్డూరంగా ఉంది అక్రమాలకు అడ్డగా మారింది. ఇన్చార్జి చైర్మన్ తో ఇన్చార్జి కమి షనర్ తో పరిపాలన అస్తవ్యస్తంగా తయారైంది. ఏ సెక్షన్ లో చూసినా ఏ పని కూడా ప్రజలకు చేస్తలేరు. మరియు ప్రజలు నానా అవస్థలు పడుతూ ఒక పని కోసం ప్రతి రోజు ఆఫీస్ చుట్టూ తిరగడం జరుగు తుంది. ఈరోజు స్థానిక మున్సిపల్ ఎజెండాలో డీజిల్ బిల్లు పది లక్షల రూపాయలు చూపెట్టడం జరిగింది. గతంలో ఏడు లక్షలు ఎనిమిది లక్షలు ఉండే బిల్లు పది లక్షల వరకు చూపించడం ఎంతవరకు సమం జసం దీని అక్రమాలపై అవినీతిపై విచారణ అధికారులు జరపాలని మేము భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం. మరియు మిగతా ఖర్చుల మీద కూడా ఇష్ట రాజ్యాంగ చూపెట్టడం జరుగుతుంది. కావున గత పరిపాలన కంటే ఇప్పుడున్న పరిపాలన పూర్తిగా విఫలమైంది దీనిపై స్థానిక ఎమ్మెల్యే శ్రద్ధవహించడం లేదు. కేవలం ఇన్చార్జి పరిపాలన శాశ్వతం అన్న విధంగా బీసీ రిజర్వేషన్ మహి ళా రిజర్వేషన్ వారికి అప్ప చెప్పకుండా ఇప్పుడు ఒక ఓసి అభ్యర్థిని ఇన్చార్జి చైర్మన్ గా ప్రకటించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్టు కనబడుతుందన్నారు.

# గడప గడపకు బిజెపి..పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు



జగిత్యాల జూన్ 22 (ప్రజామంటలు): బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా "మహాజన్ సంపర్క్" అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ. ఈరోజు భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్ట ణంలో 168,169 బూత్ ల నందు "గడప గడప బీజేపీ" కార్యక్ర మంలో నరేంద్ర మోడి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్ర మాలు,పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో, అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉంది. పల్లెప్రగతి పట్టణప్రగతి పనులలో ప్రతి దాంట్లో కేంద్ర ప్రభుత్వ వాటా వుంది కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని ప్రజలకు తెలుపకుండా చేస్తున్నారు. ప్రజలకు ప్రతి ఒకటి తెలిసే విధం గా కరపత్రాలను ఇంటింటికి వెళ్లి బీజేపీ కార్యకర్తలు అందించడం జరుగుతుందన్నారు. జగిత్యాల కు చెందిన అధికార పార్టీ నాయకులు చేస్తున భూదందాలు, ఇసుక మాఫియా కాంట్రాక్టుల గురించి ఒక న్యూస్ పేపర్ లో మరియు ఒక యూట్యూబ్ చానెల్ లో ప్రముఖంగా వచ్చింది దానిపై స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని కేవలం అధికార పార్టీ నాయకుల ప్రచారాలకు హంగు ఆర్భాటాలు చూపెట్టుకోడానికి ఉపయోగించడం దారుణం అన్నారు. దేశంలో మరియు మన రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను ప్రజలకు తెలిసే విధంగా ప్రతీ బూత్ లో బీజేపీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి కళావతి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు నవీన్, నిఖిల్, మనోజ్, హరీష్ చిక్కు మొదలగువారు ఉన్నారు.



రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎస్.కె.ఎన్. ఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అరిగెల అశోక్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరులైన వీరులకు రెండు నిమిషాల పాటు మౌనము వహించారు.

# మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న రావుల రమేష్



తిమ్మాపూర్ జూన్ 22 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా మాన కొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామ పంచాయితీ ఐఎస్ఓ 9001 సర్టిఫికేషన్ సాధించింది. అభివృద్ధిలో నుస్తులాపూర్ అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందు వల్ల గ్రామ పంచాయితీ ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్ మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేష్ అందుకున్నారు. కరీంనగర్ జిల్లా నుండి ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్ పొందిన గ్రామ పంచా యితీగా నుస్తులాపూర్ స్థానం సంపాదించిందని పంచా యితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆద్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధిలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్న గ్రామ పంచాయితీ గా నుస్తులాపూర్ పంచాయితీ గుర్తింపు పొంది ఐఎస్ఓ 9001 సర్టిఫికెట్ ను సాధించిందని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం కరీంనగర్ లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మంత్రి గంగుల కమలాకర్ తో పాటు కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మెన్ జీ.వి. రామకృష్ణ రావు, జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, ఎంపీపీ వనిత - దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బెతి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

# జగిత్యాల పురపాలక సంఘ సర్వసభ్య సమావేశం



### అమరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషములు మౌనం

జగిత్యాల జూన్ 22 (ప్రజామంటలు): పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ గోలి శ్రీనివాస్ గారి అధ్యక్షతన జూన్ -2023 మాసము కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశములో (7) అజెండా అంశములు ప్రవేశ పెట్టగా అందులో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర పోరాటంలో అమరులైన అనన్య సామాన్యమైన వారి త్యాగాలను సగౌరవంగా స్మరించుకుంటూ గౌరవ కౌన్సిల్ సభ్యులు అమరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషములు మౌనం పాటించి అమరుల సంస్మరణ తీర్మాణం ఆమోదించడము జరిగినది. మరియు పలువురు గౌరవ సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకరాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించడము జరిగినది. ఈ సమావేశములో కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ కమీషనర్ బి. నరేష్, మునిసిపల్ ఇంజనీర్ జె. రాజేశ్వర్, టి.పి.ఓ. శ్రీనివాస్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు శరణ్ తేజ, అనిల్, సానిటరీ ఇన్స్ పెక్టర్ బాల యెల్లం, జె.ఏ.ఓ. గణేష్, మునిసిపల్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు



గొల్లపల్లి జూన్ 22 (ప్రజామంటలు): వెంగళాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేయడం జరిగింది. పిల్లలకి అన్న ప్రసన్నాలు, అక్షరాభ్యాసాలు మరియు వెల్ బేబీ షోలు నిర్వహించరు ఈ కార్యక్రమం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమ్య, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్ సరోజన, ఆశా వర్కర్ మంజుల, గర్భిణీ స్త్రీలు, పిల్లలు తల్లులు, ఎస్.హెచ్.జి. మహిళా సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన వోరగంటి ఆనంద్



మానకొండూర్ జూన్22 (ప్రజామంటలు): మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామ సమీపంలో నిన్న ఆర్టీసీ బస్సు-ట్రాక్టర్ ఢీ కొన్న ఘటనలో ప్రమాదానికి గురై, గాయాలపాలైన క్షతగాత్రులను రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి లో పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి బాధిత వ్యక్తుల ఆరోగ్య వివ రాలను గురించి అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యచికిత్స అందిం చాలని వైద్యులకు సూచించారు. ప్రమాద ఘటన విషయం గురించి తెలిసిన తక్షణమే స్పందించి సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎస్సై రాజేష్ ని మరియు సిబ్బందిని, గ్రామ ప్రజలను అభినం దించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నాయకులు, వోరగంటి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీలో గల్ఫ్ మృతులకు సంతాప తీర్మానం కై వినతి



జగిత్యాల జూన్ 22 (ప్రజామంటలు): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల సంస్మరణ గురించి ప్రభుత్వం జూన్ 22న కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో గల్ఫ్ దేశాలలో మృతి చెందిన తెలంగాణ వలస కార్మికులకు శ్రద్ధాంజలి ఘటించి, సంతాప తీర్మానం చేయాలని గల్ఫ్ జెఏసి వినూత్నమైన ప్రచారోద్యమాన్ని చేపట్టింది. గురువారం నిర్వహించే జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో గల్ఫ్ దేశాలలో మృతి చెందిన తెలంగాణ గల్ఫ్ అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, సంస్మరణ తీర్మానం చేయాలని జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో సహా పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీ లకు గల్ఫ్ జెఏసి బృందం వినతిపత్రాలు సమర్పించారు. గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ సాజిద్, కార్మిక నాయకులు, నల్లాల జయపాల్ ల బృందం, గురువారం ఉదయం మల్యాల జడ్పీటీసీ కొండపల్కల రామ్మోహన్ రావు ను ఆయన స్వగ్రామం పోతారంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. కొడిమ్యాల జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి కృష్ణారావునుజగిత్యాలలో ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు.

# తెరాస యువజన విభాగ సమావేశం



గొల్లపల్లి జూన్ 22 (ప్రజామంటలు): గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ గొల్లపల్లి మండల యువజన విభాగం అధ్యక్షుడు చెవుల రవీందర్, పట్టణ అధ్యక్షుడు ముస్కు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెరాస యువజన విభాగ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూత్ మండల అధ్యక్షుడు చెవుల రవీందర్ మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల నాయకుడు మంత్రి కొప్పుల ఈశ్వర్ మళ్ళీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో యువజన విభాగం పటిష్టంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పడాల జలంధర్, మండల యువజన యూత్ ఉపాధ్యక్షులు కూన రాజేందర్, మాటేటి తిరుపతి, జానప వెంకటేష్, బొండ్ల నాగరాజ్, జలంధర్, సత్తన్న, నిఖిల్, అభి, సంతోష్, యూత్ పాల్గొన్నారు.

# ముల్కనూర్ తెలంగాణ స్తూపం వద్ద అమరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే సతీశ్





భీమదేవరపల్లి జూన్ 22 (ప్రజామంటలు): తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల చివరి రోజు గురువారం మండలంలోని ముల్కనూర్ అమరవీరుల స్థూపం వద్ద స్థానిక ఎమ్మెల్యే వొడితలసతీష్ కుమార్ అమరులకు నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. గత 21 రోజు లుగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజైన గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ సాధనలో అమరులైన ప్రతి ఉద్యమకారుడిని స్మరించి వారి త్యాగాలను గుర్తు చేశారు. వారికి ఘనమైన నివాళులర్పిస్తూ, ప్రజలు తెలంగాణ అభివృద్ధిలో పునరంకిత మయ్యేలా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

**ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం:**

ఎంపీడీవో సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులకు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. బీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ పోరాటం లో అసువులు బాసిన అమరుల త్యాగాలను మర్చిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రెస్ కొమురయ్య, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, సీనియర్ నాయకులు శరీఫోద్దీన్, ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్, అప్పని బిక్షపతి, సుద్దాల రఘు, చెప్యాల ప్రకాష్, ఏపీవో కుమారస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రెటరీలు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ పూర్ణచందర్, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు కెసిఆర్ బోనాల శుభాకాంక్షలు

హైదరాబాద్,జూన్22: ఆషాడ మాసంలో బోనాల పండుగ ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే బోనాల పండుగను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నదని, తద్వారా తెలంగాణ సబ్బండ వర్గాల సం స్కృతికి పెద్దపీట వేసిందని సీఎం చెప్పారు. డప్పులు, మేళతాళాల నడుమ మహిళలు బోనమెత్తుకుని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పి స్తారన్నారు. తరతరాల తెలంగాణ సాంస్కృతిక, ఆధ్యాత్మిక అస్థిత్వానికి బోనాల పండుగ ప్రతీకగా నిలిచిందని చెప్పారు. బోనాల పండుగ ప్రారంభం నాడు వాన చినుకుల రూపంలో మనం దరిమీద అమ్మవారు కరుణాకటాక్షాలు కురిపిస్తుండటం శుభసూచకమని సీఎం పేర్కొన్నారు.

# "అమరవీరులకు" పూలతో నివాళి



కోరుట్ల రూరల్ జూన్ 22 (ప్రజామంటలు): తెలంగాణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా మాదాపూర్ గ్రామంలో తెలంగాణ ఉద్యమంలో అమరులు అయిన తెలంగాణ "అమరవీరులకు" పూలతో నివాళి లు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటిస్తున్న జెడ్పిటిసి సభ్యురాలు దారిశెట్టి లావణ్య రాజేష్, సర్పంచ్ రాజేష్, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, పాక్స్ చైర్మన్ ఆదిరెడ్డి, వార్డ్ మెంబర్లు, కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్త, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చిల్పూర్ మండల కేంద్రంలో ఇంటింటికి బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్

### 35 లక్షల కుటుంబాలతో బిజెపి మమేకం

### ప్రధాని 9 ఏండ్ల పాలనలో విజయాలు, చేపట్టిన అభివృద్ధి



చిల్పూర్ జూన్ 22 (ప్రజామంటలు): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం చిల్పూర్ మండల కేంద్రంలో ఇంటింటికి బిజెపి లో సంక్షేమ పథకాలపై స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బొజ్జపల్లి రాజయ్య తనయుడు బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వంద కుటుంబాలను ఆత్మీయ పలకరింపు ఈరోజు మహా జన సంపర్క్ అభియాన్ లో భాగంగా చిల్పూర్ మండల కేంద్రం లో బీసీ కాలనీ 66 పోలింగ్ బూత్ లో ఇంటింటికి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాలలో చేసినటువంటి పథకాలు అన్నిటిని కూడా వివరించి కరపత్రాలు ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెండ్యాల దిలీప్, మండల కన్వీనర్ గుగులోతు మధు, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పన్నీరు అశోక్, బిజెపి నాయకులు రామరాజు, ఎదునూరి రవీందర్, గుగులోతు బాలు నాయక్ లు ఉన్నారు.

# చొప్పదండిలో అమరుల సంస్మరణ దినోత్సవం



చొప్పదండి జూన్ 22 (ప్రజామంటలు): మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ అధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా తెలంగాణ అమరుల సంస్మరణ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించినారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటములో ప్రాణ త్యాగము చేసిన అమరులకు శ్రద్ధజంలి గటించి రెండు నిముషాలు మౌనము పాటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటములో ప్రాణ త్యాగము చేసిన అమరుల కుటుంబ సభ్యులు మహంకాళి రాజేశ్వరి, పెరుమాండ్ల నారయణ లను సన్మానించారు. ఈ కార్యక్రమములో మండల ప్రదేశిక సభ్యులు, తహసిల్దార్ అంబటి రజిత, మండల పరిషత్ అబివృద్ధి అధికారి ఇనుకొండ స్వరూప, మండల పంచాయతీ అధికారి రాజా గోపాల్ రెడ్డి, మండల పరిషత్ పర్యవేక్షకులు శ్రావణ్ కుమార్ మరియు మండల పరిషత్ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# సమగ్ర వ్యవసాయ విధానం కావాలి !


దేశంలో వర్షాభావ పరిస్థితులు రైతాంగాన్ని కుంగదీస్తున్నాయి. నైరుతి వచ్చినా వర్షం చుక్కలేదు. ఎండల తీవ్రతతో పంటలు వేయలేని దుస్థితి నెలకొంది. ప్రాజెక్టుల కింద అక్కడక్కడా పంటలు వేసుకున్నా దేశంలోని చాలా ప్రాంతాల్లో ఇంకా సాగుబడి సాగడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అన్నదాతలు ఆకాశంకేసి చూస్తున్నారు. దీనికితోడు సమగ్ర పంటల విధానంపై ఏ ప్రభుత్వం కూడా చర్చించడం లేదు. రైతులు ప్రభుత్వం వైపు ఎదురుచూడకుండా పంటల విధానాలను ప్రవేశ పెట్టాల్సిన పాలకులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించడంతో పరిస్థితి అనుభవిస్తే కానీ తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది స్పష్టం కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. మోడీ కావచ్చు..రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు కావాచ్చు...వ్యవసాయ విధానం ప్రకటించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తాము అనుసరిస్తున్న విధానాలు భేషుగ్గా ఉన్నాయని డబ్బా కొట్టుకుంటున్నాయి. నిజానికి భేషుగ్గా ఉంటే రైతులు రోడ్డెక్కాల్సిన పనిరాదు. ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించడంలో వారిని ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహించడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్తితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్దిపై వారికి సమాచారం ఉండడం లేదు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు,విలయం సంభవించినప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకో వడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పదిశాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్ర స్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయక పోవడం తోనే బీమాకు దూరమవుతు న్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఖరారయ్యాయి. సీజన్‌కు సంబంధించి బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయనున్నారు. అత్యధికంగా వరి, మొక్కజొన్న , పత్తి, పెసర, మినుము సాగయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. పంట రుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు ఈ బీమా పథకాలను వినియోగించుకోవచ్చు. అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అందజేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు

రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. రుణాలు పొందని రైతులు నేరుగా బ్యాంకులు, మీసేవ కేంద్రాల ద్వారా బీమా ఏజెన్సీ ప్రతినిధులకు బీమా బీమా ప్రీమియం చెల్లించవచ్చు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియచేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది. మీ సేవా కేంద్రాలు, బ్యాంకులు తదితర వాటి ద్వారా చెల్లించవచ్చు. ఇవన్నీ గ్రామస్థాయిలో ప్రచారం జరగాలి. అప్పుడే పంటలకు తగిన భరోసా దక్కుతుంది. మిర్చి, పత్తి, శనగ తదితర రైతులు నష్టం సంభవించినప్పుడు ఏ విధంగా పరిహారం పొంద వచ్చో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేయాలి. విదేశీ పారిశ్రామికవేత్తలను కాళ్లావేళ్లాపడుతూ వారి ప్రాపకం కోసం పాకులాడే రోజులు పోయేలా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి. అందుకు మనకున్న వనరులతో ముందుకు సాగాలి. మనదేశం వ్యవసాయిక దేశం. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడం, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడం వల్ల ఒక్కో రైతు కనీసం వందమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించవచ్చు. దీంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు అవకాశాలు పెరుగతాయి. విదేశీ మారకనిల్వలను సాధించవచ్చు. ఈ సూత్రాన్ని గతంలో ఉన్న ఏ ప్రభుత్వం పాటించడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా పాటించడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన మోడీ వారిని రోడ్డున పడేలా చేస్తున్నారు. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లుతున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు.

# తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయుడు కొంపెల్ల జనార్ధనరావు

## జూన్ 23..కొంపెల్ల జనార్ధనరావు వర్ధంతి

శ్రీ శ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) పేరు ఎరుగని తెలుగువాడు ఉండడంటే అతిశయోక్తి కాదు. పండితుల చర్చాగోష్టుల్లోనూ, ప్రాచీన గ్రంథాలలో, రాజ ఆస్తానాలలో, మాత్రమే ఆదరణకు నోచుకున్న తెలుగు సాహితీ గొప్పతనాన్ని, వైభవాన్ని సామాన్యుడి చెంతకు చేర్చిన ఘనత మహాకవి శ్రీ శ్రీదే.. తెలుగు సాహిత్యంలో సామాన్యుడి కష్టనష్టాల గురించీ, పేదసాదల జీవితాలని ప్రతిబింబించే కవిత్వాన్ని రాసిన మొదటి కవిగా ఆయన చిరస్మరణీయుడు. ఆయన రచనల్లో 1950 లో ప్రచురించ బడిన 'మహాప్రస్థానం' అనే కవితా సంపుటి తెలుగు సాహితీ అభిమానుల మనసుల్లోనే కాకుండా.. సామాన్య ప్రజల గుండెల్లో కూడా చిరస్థాయిగా నిలిచిపోతుంది. అయితే శ్రీశ్రీకి కొత్త మార్గ నిర్దేశనం చేసింది కొంపెల్ల జనార్ధనరావు అనే విషయం చాలా మందికి తెలియదు. ఒక గొప్పస్థాయి పత్రికగా స్వయంగా రూపుదిద్దిన 'ఉదయిని పత్రికలో మహాప్రస్థానగీతాలలోని మొదటిగేయం 'నేను సైతం' (జయభేరి) గీతంను అచ్చువేయడం విశేషం. 1928లో శ్రీశ్రీ రచించిన తొలి కావ్యం 'ప్రభవ' ను కొంపెల్ల సమీక్షిస్తూ తీవ్రంగా వ్యతిరేక విమర్శలు చేశారు. శ్రీశ్రీ ఇంకా సుదీర్ఘ సమాసాలు తగ్గించాలని, సంస్కృతం ఎక్కువైందని, అనుకరణ వద్దని' స్పష్టం చేశాడు కొంపెల్ల. అప్పటికి శ్రీశ్రీ... కృష్ణశాస్త్రి విశ్వనాథల ప్రభావంలో కొట్టుకు పోతున్న వేళలో శ్రీశ్రీలో...సొంతగొంతుక కావాలన్న స్పృహను పటిష్ఠ పరిచింది కొంపెల్ల సద్విమర్శనే. ఆ విమర్శల వల్లనే కలిసి వీరిద్దరు విడిపోని స్నేహితులు అయ్యారు. ఆప్త మిత్రులయ్యారు. అప్పటి నుంచి 1937లో కొంపెల్ల మరణించేవరకూ వారిద్దరి స్నేహం కొనసాగింది. భావ కవితను పల్లెత్తుమాటంటే భరించలేని రోజులలో శ్రీ శ్రీ 'సుప్తాస్థికలు' కవిత రాసారు. దాన్ని 'భారతి'కి పంపిస్తే అది తిరుగు టపాలో ఇంటికి చేరింది. పంపేసింది. కవితాధోరణిని మార్చడానికి తాను సిద్ధంగా ఉన్నా- కొత్త భావాన్ని స్వీకరించడానికి ఎవరూ సిద్ధంగా లేరని శ్రీశ్రీ గ్రహించారు. శ్రీశ్రీకి ఏదో తపన. నవీన రీతితో గీతిక రాయాలని... దానికి వేగాన్నిచ్చింది కొంపెల్ల సాహిత్యం: ఉత్తేజాన్నిచ్చింది ఉదయినిలో జయభేరి ప్రచురణం. కొత్త బాణీలు రాస్తే ఎవరూ అచ్చు వేయరన్న దిగులును శ్రీశ్రీకి పోగొట్టినవారు కొంపెల్ల. శ్రీశ్రీకి, కొంపెల్లకు ఏ రకమైన భావసారూప్యత లేకున్నా వారి మధ్య స్నేహం మాత్రం చాలా చక్కగా కలిసి పోవడం విశేషం. శ్రీశ్రీ మహా ప్రస్థానాన్ని అంకితమిస్తూ ఇతని గురించి కొంపెల్ల జనార్ధనరావు కోసం కవిత రాశారు. కొంపెల్ల జనార్ధనరావు (1907 - 1937) ప్రముఖ భావకవి, నాటక రచయిత. అతడు 1906 ఏప్రిల్ 15న తూర్పు గోదావరి జిల్లా, కపిలేశ్వరపురం మండలం, మోడేకుర్రులో జన్మించారు. సరికొత్త సాహిత్యం సృష్టించాలన్న ఆవేశం ఆయనది. పుటం పెట్టిన బంగారంలాంటి కవితను కాంక్షించే తత్త్వమది. ఇరవై ఏళ్లు నిండకుండానే యూరోపియన్ సాహిత్యాన్ని మథించిన మేధస్సు ఆయనది. నాటి మేటి సాహిత్య పత్రిక 'భారతి'లో రెండు పదుల వయసులోనే ఉపసంపాదకుడిగా చేరి, శ్రీశ్రీని కాబోయే మహాకవిగా గుర్తించ గలిగిన గొప్ప పరిశీలకులు. పదునైన విమర్శలు చేయడంలో ఆయనకు ఆయనే సాటి. శ్రీశ్రీ, కొంపెల్ల మనసులు కలిసిన ఇద్దరూ కలిసి సాహిత్యమే సమస్తమూ అనుకొని తిండి నిద్రా వదిలి



ఎక్కడ వున్నారో ఎక్కడకు పోతున్నారో... తెలియని ఆవేశంతో మద్రాసంతా తిరిగేవారు. హైకోర్ట్ బీచ్, రామకృష్ణ లంచ్ హోం, అదయార్ కన్నెమురా లైబ్రరీ, పరశువాకం ఎగ్మూర్ వీధుల్లో సంచరించే వారు. విశాఖపట్నం లోని 'కవితా సమితి' ద్వారా పురిపండా అప్పలస్వామి సాహచర్యంతో మల్లంపల్లి సోమశేఖర శర్మ ప్రేరణతో భారతి పత్రికలో చేరాడు. భారతి, ఆంధ్రపత్రిక, సుభాషిణి మొదలైన పత్రికలలో దాదాపు 25 కవితా ఖండికలను భావ కవితారీతిలో ప్రచురించాడు. బసవరాజు అప్పారావు 'ఆంధ్ర కవిత్వ చరిత్ర కృష్ణాస్త్రి 'ప్రవాసం, ఊర్వశి' తల్లావఝుల 'అవేదన' లాంటి గ్రంధాల్ని చీల్చి చెండాడే వాడు కొంపెల్ల. స్థానం నరసింహా రావంతటి గొప్ప నటుడి సత్యభామ నటన తేలిపోయిందని ధైర్యంగా ప్రకటించినవాడు కొంపెల్ల. 1934 డిసెంబరులో ఉదయిని అనే ద్వైమాసిక సాహిత్య పత్రికను వెలువరించడం ప్రారంభించాడు. ఇతడు 'తాన్ సేన్', 'తెలుగు' అనే నాటికలు రచించాడు. ఒక గొప్పస్థాయి పత్రికగా 'ఉదయిని' ఉదయించింది. 1934 డిసెంబర్ తొలి సంచిక కొంగొత్త 'కిరణాలు' ప్రసరించింది.' నేను సైతం ప్రపంచాగ్నికి' అంటూ విప్లవాత్మక పంధాలో రాసిన శ్రీశ్రీ కవితను ముద్రించాడు. ఇది నిజంగా శ్రీశ్రీకి కొండంత అండగా నిలిచి, ధైర్యాన్నిచ్చిన నేపథ్యం.

ఉదయిని అనే సాహితీ పత్రికకు సంపాదకత్వం వహించిన కొంపెల్ల... దేవులపల్లి కృష్ణశాస్త్రి, రాయప్రోలు సుబ్బారావు, నోరి నరసింహశాస్త్రి, దామెర రాజగోపాలరావు, ముద్దుకృష్ణ, చింతా దీక్షితులు, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, చలం, నేలటూరి వెంకట రమణయ్య, శ్రీరంగం శ్రీనివాసరావు, కొండేపూడి సుబ్బారావు, అడివి బాపిరాజు, తెలికిచెర్ల కృష్ణమూర్తి, కవికొండల వెంకటరావు, కొమఱ్ఱాజు వినాయకరావు, కందుకూరి రామభద్రరావు, దువ్వూరి రామిరెడ్డి, శ్రీపాద గోపాల కృష్ణమూర్తి, పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వెంకటేశ్వరరావు, కొడాలి ఆంజనేయులు, కరుణకుమార, వెంపటి నాగభూషణం, పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు, ఆచంట జానకీరాం, కొంపెల్ల జనార్ధనరావు మొదలైనవారి రచనలను ప్రచురించారు.

ఉదయిని సాహిత్య పత్రికను ఆయన ద్వైమాసిక పత్రికగా ఆరు సంచికల కన్నా వెలువరించ లేకపోయారు. సాహిత్యానికి ప్రజాభిమానం సంపాదించాలన్న గొప్ప ఆశయంతో అహర్నిశలు పనిచేసి పత్రికను కొనమని వాడవాడలా బిచ్చమెత్తారు. ముద్రణ ఖర్చులు కొంపెల్ల ఇవ్వలేక పోవడంతో ముద్రాపకుడు ఉదయిని ఏడో సంచికను చిత్తు కాగితాలుగా అమ్మేశారు. ఈ అఘాతం తట్టుకోలేక, అనారోగ్యం తీవ్రమై క్షయ వ్యాధితో దుర్భర దారిద్ర్యంలో దీనస్థితిలో ఆయన జూన్ 23, 1937 సంవత్సరంలో క్షయ వ్యాధితో

కొంపెల్ల మరణించారు. ఈ 'మహా ప్రస్థానం' పుస్తకంలోని చాలా కవితలను శ్రీ శ్రీ 1930-40 మధ్య కాలంలో వ్రాసి, మహాప్రస్థానాన్ని శ్రీ శ్రీ ఆయన మిత్రుడు శ్రీ కొంపెల్ల జనార్ధనరావు గారికి అంకితం చేసారు. ఆ అంకిత వాక్యాలు కూడా కవితా రూపంలోనే స్వయంగా శ్రీ శ్రీ నే వ్రాశారు.

తలవంచుకు వెళ్ళిపోయావా,



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

నేస్తం! సెలవంటూ ఈ లోకాన్ని వదిలి... తలపోసిన వేవీ కొనసాగక పోగా, పరివేదన బరువు బరువు కాగా, అటు చూస్తే, ఇటు చూస్తే ఎవరూ చిరునవ్వు, చేయూతా ఇవ్వక... మురికితనం కరుకుతనం నీ సుకుమారపు హృదయానికి గాయం చేస్తే... అటు పోతే, ఇటు పోతే అంతా అనాదరణతో, అలక్ష్యంతో చూసి, ఒక్కణ్ణి చేసి వేధించారని, బాధించారని వెక్కి వెక్కి ఏడుస్తూ వెళ్ళిపోయావా, నేస్తం!

దొంగ లంజకొడుకు లసలే మెసలే ఈ ధూర్తలోకంలో నిలబడ జాలక తలవంచుకునే వెళ్ళిపోయావా, నేస్తం! చిరునవ్వులనే పరిషేచన చేస్తూ... బరంపురంలో మనం ఇంకా నిన్న గాక మొన్న మాట్లాడుతున్నట్టే ఉంది! కాకినాడ నవ్య సాహిత్య పరిషత్తును కలకలలాడించిన నీ నవ్వు కనబడకుండా కరిగిపోయిందా ఇంతట్లోనే! విశాఖ పట్టణం వీధుల్లో మనం "ఉదయిని" సంచికలు పట్టుకు తిరగడం...ఎవరు దుఃఖించారులే నేస్తం! నువ్వు చనిపోతే, ఏదో నేనూ, ఆరుగురు స్నేహితులూ తప్ప... లేదు నేస్తం! లేదు... నీ ప్రాభవం మమ్మల్ని వదలలేదు.. నిరుత్సాహాన్ని జయించడం నీ వల్లనే నేర్చుకుంటున్నాము.. నీ సాహసం ఒక ఉదాహరణ.. నీ జీవితమే ఒరవడి.. నిన్న వదలిన పోరాటం నేడు అందుకొనక తప్పదు.. కావున ఈ నిరాశామయ లోకంలో కదనశంఖం పూరిస్తున్నాను.. ఇక్కడ నిలబడి నిన్ను ఇవాళ ఆవాహనం చేస్తున్నాను.. అందుకో ఈ చాచిన హస్తం.. ఆవేశించు నాలో.. ఇలా చూడు నీ కోసం.. ఇదే నా మహాప్రస్థానం..





## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విష యాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.coఎకు పంపవచ్చు..

-ఎడిటర్

# సేవాఫలం





ఒక అడవిలో ఉరుము అనే కోతి ఉండేది. దానికి ఒకపిల్ల ఉంది. దాని పేరు మెరుపు. రోజూ అది తల్లి వెంట అడవిలో తిరిగేది. అవి ఉన్న చెట్టుపై నుండి చూస్తే దగ్గరలో ఉన్న పల్లె కనిపించేది. అక్కడ ఎవరుంటారని తల్లిని అడిగింది మెరుపు.ఆపల్లెలో మనుష్యులుంటారని చెప్పింది ఉరుము."ఒకసారి పల్లెను చూపించవా?"అడిగింది మెరుపు."ఈ అడవిలో మనకు బాగానే ఉంది కదా! ఆపల్లెలో మన శత్రువులున్నారు. నేను వీలుచూసుకుని ఒకసారి పల్లెకు తీసుకెళ్తాలే!"అంది తల్లి.మెరుపుకు మనసు ఆగలేదు. పల్లెను చూసిరావాలని మనసు లాగుతోంది."అమ్మా!నువ్వు అడవిలో తిరిగి ఆహారం తెచ్చేలోగా నేను పల్లెను చూసివస్తా!" తల్లితో అంది మెరుపు."ఒంటరిగా అక్కడికెళ్ళడం ప్రమాదం. నేను తోడు లేకుండా నీవు ఎక్కడికీ వెళ్లవద్దు. నీకు ఒంటరిగా తిరిగే వయస్సు, అనుభవం రాలేదు"అంది ఉరుము."అలాగేఅమ్మా!"అంది మెరుపు. కానీ దానికి మాత్రం ఒంటరిగా పల్లెకెళ్ళి చూసిరావాలని ఉంది.ఒకరోజు మెరుపు ఒళ్ళునొప్పులుగా ఉంది. కాళు ళ్లాగుతున్నాయని తల్లి వెంటరాలేనంది. విశ్రాంతి తీసుకుంటానంది.ఈ ఆకు నమిలి మింగు. ఆరోగ్యం కుదుటపడుతుంది"అని చెప్పి ఒక ఆకు ఇచ్చి ఆహారంకోసం వెళ్లింది ఉరుము.తల్లి వెళ్ళగానే ఆకును విసిరేసి పల్లెవైపు బయలుదేరింది మెరుపు. తల్లి తిరిగి వచ్చేలోగా పల్లెను చూసి రావాలనుకుంది.అడవిలో ఆహారం కోసం వెళ్లిన ఉరుము ఒక చెట్టుమీదున్న పండ్లను చూసింది. చెట్టు ఎక్కడానికెళ్లింది.ఆచెట్టు చాటున ఒకలేడి కూలబడిఉంది.దాని శరీరంలో ఒక బాణం దిగబడిఉంది.వెంటనే ఉరుము బాణాన్ని లాగివిసిరేసింది. తాను చెట్లపైన దుముకుతున్నప్పుడు తగిలే గాయాలకు వాడే ఆకులకోసం చుట్టుపక్కల వెదికింది. ఆకులు కనిపించగానే కోసితెచ్చింది. రాయిపై ఉంచి మరోరాతితో నూరింది. ఆలేపనాన్ని గాయంపై ఉంచింది. చుట్టుపక్కల వెదికి పచ్చగడ్డిని తెచ్చి లేడి ముందు ఉంచింది. ఆకలిగా ఉన్న లేడి పచ్చగడ్డి నమలసాగింది. వెంటనే ఉరుము ఒక పెద్ద ఆకును మడిచి, దోనెలా చేసి, దానితో నీటిని తీసుకుని వచ్చింది. లేడికి దాహం తీర్చింది. లేడి సేదతీరాక ఏం జరిగిందని అడిగింది ఉరుము."నేను ఆహారం కోసం వచ్చాను. గడ్డిమేస్తూ దూరాన ఉన్న వేటగాడిని గమనించలేదు. వాడు బాణం వదిలాడు. బాణం శరీరంలో దిగగానే పరుగుపెట్టాను. ఈచెట్టు చాటుకు చేరుకుని పడిపోయాను. వేటగాడు నాకోసం వెదుకుతూ, నేను కనపడకపోవడంతో ఎటో వెళ్లిపోయాడు.నా అదృష్టం కొద్దీ మంచి మనసున్న నీకంట పడ్డాను. నన్ను కాపాడావు.ఆకలి,దాహం తీర్చావు. నీ సేవాగుణానికి,సహాయానికి జీవితకాలం ఋణపడి ఉంటాను."అంది లేడి."ఈ లోకంలో ఒకరికొకరు సాయం చేసుకోవడం ధర్మం కదా !అధర్మాన్ని పాటించాను.మరికొన్ని ఆకులు నూరి లేపనాన్ని దోనలో ఇస్తాను. ఆకులు కూడా ఇస్తాను.గాయం నయమయ్యేవరకూ మీ అమ్మతో పూయించుకో!"అని చెప్పిందిఉరుము.మరికొన్ని ఆకులను తెచ్చి, నూరి ఇచ్చింది. ఆకులను ఇచ్చింది.కోతికి ధన్యవాదాలు చెప్పింది లేడి.కోతి చెట్టు ఎక్కి కొన్ని పండ్లను తినింది.మెరుపు కోసమని మరికొన్ని పండ్లను కోసుకుంది. తన నివాసం దగ్గరకు చేరుకుంది. అక్కడ మెరుపు కోతి బాధతో మూల్గుతూ ఉంది. పిల్లకోతి తోక దగ్గర గాయం ఉంది.ఏం జరిగిందని అడిగింది ఉరుము."నేను తప్పు చేసానమ్మా. నువ్వు ఒంటరిగా వెళ్లవద్దని చెప్పినా నీమాట చెవి కెక్కించుకోలేదు. ఆరోగ్యం బాగలేదని నీవెంట రాలేనని నీతో అబద్దమాడాను.నీవు వెళ్లగానే పల్లెకు వెళ్లాను. అక్కడ ఒక జంతువు భౌభౌమని నా వెంట పడింది. వెంటనే పరుగున ఒక గోడమీదకు ఎక్కాను. అది నా తోకను నోట పట్టేసింది. ఈలోగా ఆ ఇంటి యజమాని అరుస్తూ వచ్చి కర్రతో ఆజంతువును తరిమాడు. తర్వాత భయంభయంగా అలాంటి జంతువుల కంటపడకుండా అడవికి చేరుకున్నాను." చెప్పింది మెరుపు."నీకు పెద్ద ప్రమాదం తప్పింది. ఆజంతువు పేరు కుక్క. దాని నోటికి చిక్కిఉంటే ఒళ్ళంతా గాయాలు చేసి చంపేది. అదృష్టం బాగుండి బతికావు"చెప్పింది ఉరుము.ఆకుపసరు తయారుచేసింది ఉరుము."మనం కష్టాల్లో ఉన్న ఎవరికైనా సాయపడితే ఆ సేవాఫలం మనల్ని కాపాడుతుంది.నేను ఇక్కడ అడవిలో గాయపడిన లేడికి చేసిన సేవాఫలం నాబిడ్డను పల్లెలో కుక్క బారినుండి కాపాడింది.చేసిన సేవ ఎప్పుడూ వృధాకాదు."పసరు రాస్తూ అనుకుంది ఉరుము."పెద్దలమాట వినాలి. అమ్మ మాట వినకుండా పెడచెవిన పెట్టినందుకు ప్రమాదంలో పడ్డాను. పెద్దలు ఎప్పుడూ పిల్లలమంచికోరి సలహాలిస్తారు. వాటిని ఆచరించాలి."అనుకుంది మెరుపు.

**డి.కె.చదువులబాబు**
ప్రొద్దుటూరు , 9440703716

## ఈ జీవితం శాశ్వతం కాదని తెలుసుకో ( ఆధ్యాత్మికచింతన )

విత్తనం చెట్టును కంటుంది. దాన్ని గూడులా భావిస్తుంది. తరవాత అదే చెట్టు పండ్లలోకి వెళ్ళి తలదాచుకుంటుంది. ఎండిన ఆకులు రాలిపోతుంటాయి. కొత్త చిగుళ్లు పుట్టుకొస్తుంటాయి. ఒక రోజు అంతెత్తు వృక్షమూ కుప్పకూలిపోతుంది. అంతకన్న ముందే విత్తనం చెట్టు పండ్ల లోంచి బయటపడుతుంది. మరోచోట ఇంకో చెట్టుగా జన్మ ఎత్తుతుంది. మనిషి జీవితమూ అంతే. సూక్ష్మాతి సూక్ష్మ చైతన్య విత్తనం మనిషి రూపంలో గూడు అల్లుకుంటుంది. ఆ దేహంలోంచి రోజూ కొన్ని కణాలు చనిపోతుంటాయి. కొత్త కణాలు వస్తుంటాయి. ఆయుష్షు నిండాక ఒకనాడు ఆ మనిషి ఊపిరి తీసుకోవడం ఆగిపోతుంది.మనిషి శరీరంలో మరణించిన కణాలు- గోళ్లు, వెంట్రుకల రూపంలో వెళ్లిపోతుంటాయి. వాటిని కత్తితో కోసినప్పుడు నొప్పి అనిపించకపోవడానికి కారణం- అవి నిర్జీవాలు. ఇలా చిన్న చిన్న విషయాలు తెలిసినప్పుడు మనసు సంతోషంతో నిండిపోతుంది. శిఖరాగ్ర భాగాన నిలిచిన అంతిమ సత్యం పట్ల అవగాహన కలిగినప్పుడు మనసు స్వేచ్ఛ పొందుతుంది. అన్ని రకాల భయాలతో పాటు మరణ భయానికీ స్వస్తి పలుకుతుంది.



# ఉద్యమ ఆకాంక్షలకు కెసిఆర్ తిలోదకాలు

- దశాబ్ది దగా నిరసనలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి
- తహసిల్ చౌరస్తాలో రోడ్డు పై బైఠాయించిన కాంగ్రెస్ శ్రేణులు
- కెసిఆర్‌ను గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైంది



జగిత్యాల జూన్ 22 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరకపోగా, మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఉబిలోకి నెట్టారు. దశాబ్ద కాలంగా సీఎం కెసిఆర్ వైఫల్యాలను కప్పిపుచ్చు కునేందుకు దశాబ్ది ఉత్సవాల పేరిట తెలంగాణ లోని అన్ని వర్గాల ప్రజలను కెసిఆర్ ఏ విధంగా మోసం చేస్తున్నారో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు పిసిసి పిలుపు మేరకు జగిత్యాల నియోజకవర్గ స్థాయిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో వివిధ గ్రామాల నుండి భారీ స్థాయిలో తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక ఇందిరా భవన్ నుండి దశాబ్ద కాలంలో కెసిఆర్ వైఫల్యాలతో కూడిన ఫ్లెక్సీలు, ఒక కార్డుల తో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. సోనియా గాంధీ జిందాబాద్..జీవన్ రెడ్డి జిందాబాద్... అంటూ నినాదాలు చేశారు.స్థానిక పాత బస్టాండ్ చౌరస్తా లోని ఇందిరా గాంధీ విగ్రహం నుండి తహసిల్ చౌరస్తా వరకు ర్యాలీగా తరలి వెళ్ళారు. తహసిల్ చౌరస్తాలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా పట్ట భద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో విఫలం కావడంతోపాటు నీళ్ళు, నిధులు నియామకాల్లో విఫలమయ్యారు. తొమ్మిదేళ్లలో రాష్ట్రాన్ని రూ. 6 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో ఒక్క ఎకరానికి కూడా అదనంగా ఎకరానికి సాగు నీరు అందించారా?ఎస్.ఆర్.ఎస్.పి. కాలువలు తొమ్మిదేళ్లుగా మరమత్తులు చెపట్టలేదు..మిషన్ భగీరథ పేరిట రు.40 వేల కోట్లు అప్పుల భారం మోపారు.'అందరికీ సమాన విద్య అంటూ కేజీ టు పీజీ హామీ అమలు చేయలేదు'.30 వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయలేదు. ప్రాథమిక స్థాయి నుండి విశ్వ విద్యాలయం వరకు అమ్మకానికి పెట్టారని అన్నారు. స్థానికత ఆధారంగా తెలంగాణ కోసం ఉద్యమిస్తే, తెలంగాణలో స్థానికత ప్రశ్నార్థకమైందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసమే అంటూ 33 జిల్లాలు ఏర్పాటు చేసి,జిల్లాకు 33 ఉద్యోగాలు అయినా కల్పించారా..అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు.పబ్లిక్ సర్వీస్ నియామకాలపై ప్రశ్నించిన చలనం లేదు.


కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి కార్యదర్శి బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, గాజంగి నందయ్య, మోయిజొద్దిన్, మన్సూర్, కొంద్ర జగన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అగ్మధ్యక్షుడు గుండా మధు, ఎన్ ఆర్ ఐ కన్వీనర్ చాంద్ పాషా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, నేహాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవీందర్ రావు, మోతే గంగాధర్,మ్యకల రమేష్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, తాటిపర్తి శోభ, కొమ్ముల లక్ష్మి, జితేందర్, గంటి జగదీశ్వర్, బింగి సుమ, బీర్ పుర్, సారంగాపూర్, రాయికల్, మండలాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ప్రభుత్వ దశాబ్ది దగా, వైఫల్యాలు....ప్రాజెక్టుల నిర్మాణం నెపంతో రాష్ట్రాన్ని రూ.6 లక్షలకు పైగా అప్పుల ఊబిలోకి నెట్టడం. ఆంగ్ల బోధనలో అందరికి సమాన విద్యనందించలేకపోవడం. ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యం. ఉద్యోగ, ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయలేకపోవడం. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించలేకపోవుట నిరుద్యోగ భృతి చెల్లించలేకపోవడం, రైతాంగానికి రుణమాఫీ అమలు చేయలేకపోవడం, వరి ధాన్యానికి మద్దతు ధర కల్పనలో రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టలేకపోవుట. దళిత బంధుకు కేటాయించిన నిధులు వెచ్చించకుండ దళితుల హక్కులు కాలరాయడం. బీసీ యాక్షన్ ప్లాన్ స్వయం ఉపాధి పథకాల అమలు నిలిపివేత. గృహ నిర్మాణ కార్యక్రమం ఆరంభించలేకపోవడం. ముస్లిం, క్రిస్టియన్ల సంక్షేమాన్ని విస్మరించడం. మహిళల సంక్షేమాన్ని విస్మరించడం. స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయకుండ నిర్వీర్యం చేయడం, ఇవన్నీ వైఫల్యాలు.

## అమరులకు నివాళులు అర్పించిన కోరుట్ల మున్సిపల్ సభ్యులు



కోరుట్ల టౌన్ జూన్ 22 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు కోరుట్ల పురపాలక సంఘంలో "అమరుల సంస్మరణ" కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, కమీషనర్ ఆయాజ్ మరియు సభ్యులు తెలంగాణ అమరులకు నివాళులు అర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అమరుల సంస్మరణ తీర్మానాన్ని గౌరవ కౌన్సిల్ సభ్యులు అందరూ ఆమోదించడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పోరాటంలో అమరుల త్యాగలు మరువలేనివని ఆ రోజు తెలంగాణను సాధించుకొనే దిశలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయక ప్రాణ త్యాగం చేసిన వారందరు కూడా మనకు స్ఫూర్తి దాయాకమని పేర్కొన్నారు. కమీషనర్ ఆయాజ్, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ మాట్లాడుతూ అమరుల త్యాగాలు వృధా పోవని వారి త్యాగల ఫలితమే తెలంగాణా ఏర్పడటం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ మెంబర్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానస్పద మృతి



కోరుట్ల టౌన్ జూన్ 22 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని అయ్యప్ప గుట్ట ప్రాంతానికి చెందిన ఇప్ప సుమన్ (30) సంవత్సరాల యువకుడు బుధవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుని భార్య గంగజల ను అడగగా తన భర్త ను పాత కక్షల నెపంతో కొట్టి చంపారని వారిపై వెంటనే చర్య తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కోరుట్ల ఎస్.ఐ. కిరణ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇష్టంతో చదువుకోవాలి

### విద్యతోనే ఉన్నత భవిష్యత్తు



చిగురుమామిడి జూన్ 22 (ప్రజామంటలు): చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. తదుపరి అతిథులు సర్పంచ్ సన్నీల్ల వెంకటేశ్ పాఠశాల యజమాన్య కమిటీ చైర్మన్ మంద శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు మంచి ఉన్నత భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా క్రమశిక్షణతో ఇష్టంతో చదువుకోవాలని కోరారు. విద్యతో జీవితం ముడిపడి ఉంటుందని అన్నారు. మా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు (10,000) పది వేల విలువ గల నోటు పుస్తకాలను అందించిన కరీంనగర్ కు చెందిన ఆనంద్ స్వీట్ హౌస్ వారికి మా తరపున మా విద్యార్థుల తల్లిదండ్రులు తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అట్టి నోట్ బుక్కులను పాఠశాలలో విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నీల్ల వెంకటేశ్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మంద శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు కోలా రామచంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణ కుమారి, ఉపేందర్, అంగన్ వాడి టీచర్ పద్మ, దిలీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి బోనాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ రమణ



జగిత్యాల జూన్ 22 (ప్రజామంటలు): పట్టణములోని 10వ వార్డు లింగంపేటలో ఉడుగుల పోచమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ , ఎమ్మెల్సీ ఎల్ రమణ .అనంతరం ముదిరాజ్ ల కుల దైవం పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమం హస్నాబాధ్ లో హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్, భారతి, రాజయ్య, నాయకులు శ్రీనివాస్, చిరంజీవి, మహేష్, శ్రీకాంత్, జంగిలి రాజేష్, ప్రవీణ్, రమేష్, లక్ష్మన్, నవీన్, నాయకులు, కుల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్బంగా మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ లో ఉత్తమ సేవలు అందించిన రిటైర్డ్ సూపరిండెంట్ సిరిసిల్ల గోవింద రాజశర్మ తోపాటు టెక్నికల్ అసిస్టెంట్ గోరేమియా, సబ్ స్టాఫ్ హనుమాండ్లు తదితరులను గురువారం కరీంనగర్ లోని మిషన్ భగీరథ సర్కిల్ కార్యాలయంలో డిఈ ఆర్ వి. శ్రీనివాస్, ఎఫ్ఎసి డిఈఇ మల్లేశం తదితరుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

## అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాలజూన్22 (ప్రజామంటలు): తెలంగాణ ప్రభుత్వం అమర వీరుల కుటుంబాలకు అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగం గా స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్తు ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి తొలి, మలి దశల్లో ఎంతో మంది అమరులైనారని, ఆనాటి ఉద్యమ ఫలితమే ఈ నాటి తెలంగాణ రాష్ట్ర మని అన్నారు. రాష్ట్రంలోని తలసరి ఆదాయం దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని, తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక కార్య క్రమాలు అమలుపరుస్తున్నదని అన్నారు. విద్య, వైద్యం, సాగునీరు, మిషన్ భగీరథ, ఉచిత విద్యుత్తు, హరిత హారం వంటి ఎన్నో కార్య క్రమాలు అమలు చేస్తున్నారని వివరించారు. శాసన మండలి సభ్యులు ఎల్.రమణ మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందని, ఆనాటి పోరాటాలను ఆయన గుర్తు చేశారు. జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం అమర వీరులను స్మరించుకోవడం జరుగుతున్నదని, అమరులకు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఘనంగా నివాళులు అర్పిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ అమరవీరులకు నివాళులు అర్పించడం, వారి త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని అన్నారు. వారి కుటుంబాలను ప్రభుత్వం ఆర్థి కంగా ఆదుకోవడం జరిగిందని తెలిపారు. 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలను జరుపుకోవడం జరిగిందని తెలిపారు. శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ పోరాటంలో అసువు లు బాసిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా 36 మంది అమరవీరుల కుటుంబాలను శాలువా, మెమెంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్లు మంద మకరంద, బి.ఎస్. లత, జెడ్పీ సీఈఓ రామానుజ చారి, జెడ్పీటీసీ లు, అధికారులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలను గుర్తు చేసుకొనేందుకు ట్యాంక్ బండ్ పై అమరుల స్తూపం ఆవిష్కరణ



మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల జూన్ 22 (ప్రజామంటలు): అమరుల త్యాగాలను గుర్తు చేసుకునేందుకు హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద స్తూపం నిర్మాణం చేసుకొని ప్రారంభించు కోవడం జరుగుతున్నదని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక అమరవీరుల స్తూపం నకు పుష్ప గుచ్ఛం సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నివాళులు అర్పించి, వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తొలిదశలో 300 మంది పోరా టంలో పాల్గొని అమరులైనారని తెలిపారు. నీళ్ళు, నిధులు, నియామ కాలు, సంస్కృతి, ఆత్మ గౌరవంతో 30 సంవత్సరాలు గడిచినప్పటికి ఉద్యమం కొనసాగించడం జరిగిందని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తి తో పోరాటం సాగించి మనం తెలంగాణ సాధించుకున్నామని వివరించారు. 2001 లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అన్ని వర్గాల వారు పోరాటంలో పాల్గొని, ఆనాటి ప్రజా ఉద్యమం ద్వారా, అన్ని పార్టీలను ఏకం చేయడం జరిగిందని తెలిపారు. ఉద్యమాలు. త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భ విం చిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అమరులకు ఘనంగా నివాళు లు అర్పించడం జరిగిందని, అమరుల సజీవ సాక్ష్యం స్తూపాలేనని అన్నారు. అనంతరం గాలిలోకి పావురాలను ఎగురవేశారు. అమరులకు నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్లు మంద మకరంద, బి.ఎస్.లత, జెడ్పీటీసీ లు, ఎంపిపి లు, సర్పంచులు, కౌన్సిలర్స్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, అమరవీరుల కుటుంబాలు, పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

### డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్



ధర్మపురి జూన్ 22 (ప్రజామంటలు): ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ ప్రజల సొమ్ముతో వేడుకలు చేయడాన్ని నిరసిస్తూ దశాబ్ది దగా అనే పేరిట నిరసన కార్యక్రమాన్ని గురువారం మాజి జెడ్పీ చైర్మన్, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మపురి లోని స్థానిక నంది విగ్రహం నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ విగ్రహం మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ కి చేరుకొని ధర్నా చేపట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి తహసిల్దార్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... 2014 లో ముఖ్యమంత్రి కేసీఆర్ ధర్మపురి కి వచ్చి యజ్ఞాలు, యాగాలు చేసి ధర్మపురి ఆలయ అభివృద్ధికి 500 కోట్లు ఇస్తామని ప్రకటించారని ఇప్పుడు ఆ హామీ ఏమైందని, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మోసపూరితమైన హామీ లతో ప్రజలను మోసం చేస్తున్నారని, మిల్లర్లు ఇష్టారీతిన కటింగ్ పేరిట రైతుల కష్టాన్ని దోచుకుంటుంటే ఎంత మంది మిల్లర్ల పైన మంత్రి కొప్పుల ఈశ్వర్ ఏమి చర్యలు తీసుకున్నారని, రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా రైతులే స్వయంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ క్యాంపు కార్యాలయం ముందు వడ్లు పోసి నిరసన తెలపడం జరిగిందని, తలాపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రజానీకానికి తాగడానికి గుక్కెడు నీళ్ళు అందవని, విపరీతమైన కరెంట్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మంత్రి గారికి పట్టింపు లేదని, కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులను ఎటువంటి ఇబ్బందులకు గురిచేయ్యకుండ కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని కొనుగోలు చేసేవారని, కళ్యాణ లక్ష్మి,సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, పెన్షన్లు ఇవ్వడం తప్ప మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసింది ఏమి లేదని, సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ తరహాలో ధర్మపురి అభివృద్ధి ఎందుకు జరగడం లేదో మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పాలని, మాట్లాడితే జీవన్ రెడ్డి ని విమర్శిస్తూ బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసురుతూ తీరా సవాల్ ని స్వీకరించి సమయం, తేదీ చెప్పాలని జీవన్ రెడ్డి అంటే దానికి ఇప్పటి వరకు స్పందన లేదని, న్యాయంగా ధర్మంగా మంత్రి గెలిచి వుంటే రీ కౌంటింగ్ కి సిద్ధమని, పిటిషన్ ఎందుకని దాఖలు చెయ్యడం లేదో చెప్పాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి, పెగడపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ 1 అధ్యక్షులు కుంట సుధాకర్, నియోజకర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందెని మొగిలి, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూదరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో బీజేపీ మహాజన్ పార్క్ అభియాన్



ధర్మపురి జూన్ 22 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ మహాజన్ పార్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కర్నె అక్కపెల్లి కళ్యాణ మండపంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం మాట్లాడుతూ.... ఈనాటి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి అనే నినాదంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు ఎంతో విజయవంతంగా పూర్తి చేసుకుని ఈ తొమ్మిది సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని వివిధ రకాల పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన తీరును ప్రతి ఒక్కరికి వివరిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు రాబోయే ఎలక్షన్లలో ప్రభుత్వ ఏర్పాటు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త గెలుపు కోసమై అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు, వారి వెంట బెజ్జారపు లవన్, పిల్లి శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, వెనగందుల ప్రణీత్, బండారి సత్యనారాయణ, ఆనందాస్ నవీన్, అప్పం శ్రీనివాస్, కాశెట్టి హరీష్ పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్మరణ సభ



తరిగొప్పుల జూన్ 22 (ప్రజామంటలు): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బొంతగట్టు నాగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇరుమల్ల బాలమణి రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ అమరవీరుల సంస్మరణ సభలో ఎంపిటిసి భూక్యా జూంలాల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇవాళ మనం అనుభిస్తున్న ఈ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం అనేక మంది యువకులు తమ ప్రాణాలను త్యాగం చేయడం జరిగింది అన్నారు. వారి ఆత్మ బలిదానం ఫలితం గానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయింది అన్నారు. కావున ఈ సందర్భంగా వారికి ముఖ్యమంత్రి కేసిఆర్ హైదరాబాద్ లో స్మారక స్మృతి వనం, చిహ్నం ఏర్పాటు చేయడం జరిగింది. అమర వీరుల కుటుంబాలను అనేక విధాలుగా ఆదుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదాకర్, గ్రామ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల సంస్మరణ దినోత్సవం, నివాళులు



ధర్మపురి జూన్ 22 (ప్రజామంటలు): ధర్మపురి పురపాలక సంఘంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా అమరవీరుల స్థూపానికి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సతమ్మ, వైస్ చైర్మన్ రామన్న, వార్డు కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు మరియు ఆఫీస్ సిబ్బంది మెప్మా సిబ్బంది మరియు స్థానిక పట్టణ ప్రజలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ హాలు నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశము నందు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించి అమర వీరులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, ప్రభుత్వం ద్వారా వచ్చిన అమరుల సంస్మరణ తీర్మానం చేశారు.

# రావణాసూరిడి మాదిరిగా కెసిఆర్ 10 తలల దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్



జనగామ జూన్ 22 (ప్రజామంటలు): పీసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ నిధులు ప్రజధనాన్ని దుర్వినియోగం చేస్తున్నందని, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ "దశాబ్ది దగా" పేరుతో జనగామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో నెహ్రూ పార్క్ నుండి జనగామ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ చౌరస్తా వద్ద రావణాసూరిడి మాదిరిగా కెసిఆర్ 10 తలల దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనగామ కో ఆర్డినేటర్ కోట్ల శ్రీనివాస్ పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాసరెడ్డి, జనగామ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణ స్వామి, చేర్యాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సయ్య పంతులు, కొమ్ము రవి, జనగామ మండల అధ్యక్షులు కొన్నె మహేందర్ రెడ్డి, కొమురవెల్లి మండల అధ్యక్షులు గురువయ్య, నర్మెట మండల అధ్యక్షులు జంగిటి అంజయ్య, బచ్చన పేట మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, జనగామ మున్సిపల్ కౌన్సిలర్ వంగళ కళ్యాణి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మాజీ జిల్లా అధ్యక్షులు జక్కుల వేణు మాధవ్, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు చింత కింది మల్లేష్, జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ మాజీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సరాబు, మధు, వేముల మల్లేష్, రంగు రవి, పిట్టల రాజేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు యాట క్రాంతి, జనగామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ట కృష్ణ, కాముని శ్రీనివాస్, జనగామ మండల ఎంపీటీసీ సలెంద్ర శ్రీనివాస, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర నాయకురాలు చందన రెడ్డి, జనగామ మండల మహిళ అధ్యక్షురాలు కాముని జయ, మండల ఉపాధ్యక్షులు సర్వర్, గుజ్జుల మధు, జనగామ పట్టణ ఉపాధ్యక్షులు సుల్తాన్ గోవింద్ రెడ్డి, జనగామ సోషల్ మీడియా కో కన్వీనర్ ఎండీ ఫయాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు చింత కింది నరేష్ ,ఎండీ అజామ్, పులిగిల్ల శివ, ఊళ్లెంగుల మధు, శ్రీను, నరేష్, నిఖిల్, మదురి రాజు, యాదగిరి, ముక్కెర గుర్రం సిద్ధిరాములు, బబ్బులు సత్తయ్య, ఈర్ల లక్ష్మణ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాజు, చిక్కుడు వెంకటేష్, బ్రహ్మ నాగరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్లాపూర్ లో బీజేపీ ప్రచారం



చొప్పదండిజూన్22 (ప్రజామంటలు): మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో బిజెపి బూత్ అధ్యక్షులు విలసాగరం అంజయ్య ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది స్థానిక ఎంపీటీసీ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహాజన్ జన సంపర్క్ భాగంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి కరపత్రాల ద్వారా తెలుపుతున్నానని అన్నారు. ఈ ప్రచారంలో వార్డు సభ్యులు బద్దెనపల్లి రాజు దొంత వెంకటయ్య, కంకణాల సంతోష్ కుమార్, విలాసాగరం శ్రీనివాస్, కనకయ్య, మహేష్, శ్రీనివాస్, ముస్కే అగా రెడ్డి, పాలమాకుల రామ లక్ష్మణ్, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫల్ మండిలో కాంగ్రెస్ ఆందోళన

### సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



సికింద్రాబాద్ జూన్ 22 (ప్రజామంటలు): టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు దశాబ్ది దగా పేరుతో గురువారం సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్ మండి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ నేత అంజన్ కుమార్, అనిల్ కుమార్ సారథ్యంలో సీనియర్ నేత నోముల ప్రకాశ్ రావు సూచన మేరకు సీతాఫల్మండి చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేసీఆర్ డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. పైపై మెరుగులు వద్దు... మెరుగైన పాలన ముద్దు... అంటూ నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలను చిలకలగూడ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జగ్గు, సురేశ్ లాల్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిషోర్ యాదవ్, ఎం.ఆర్. శ్రీనివాస్, అరుణ్ కుమార్, అభిషేక్, వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'అమరజ్యోతి' ఆవిష్కరణ సభకు ర్యాలీగా నేతలు



సికింద్రాబాద్ జూన్ 22 (ప్రజామంటలు): నగరంలోని సచివాలయం ఎదురుగా అమరజ్యోతి ఆవిష్కరణ సభకు గురువారం సాయంత్రం పద్మారావు నగర్ నుండి బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. దారివెంట జై తెలంగాణ... జై బీఆర్ఎస్... అమర వీరులకు జోహర్లు... అంటూ నినాదించారు. బైక్ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు పవన్ కుమార్ గౌడ్, వెంకటేశన్ రాజు, సుధాకర్ రెడ్డి, కళ్యాణ్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గార్మెంట్ రంగంలో వెనకబడి ఉన్నాం

### కేంద్ర విధానాలే కారణమన్న ఎమ్మెల్యే

### తెలంగాణ సమగ్రాభివృద్ధికి కెసిఆర్ కృషి

నిజామాబాద్,జూన్22 : పత్తిని పండించడంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉన్నా గార్మెంట్ తయారీ రంగంలో వెనకబడి ఉన్నామని ఎమ్మెల్యే బీగాల గణెళిశ్ అన్నారు.మనదగ్గర పండుతున్న పత్తితో దేశంలో నంబర్ వన్ స్థానాన్ని అక్రమించవచ్చన్నారు. కేంద్ర ప్రబుత్వ విధానాలే ఇందుకు కారణమని అన్నారు. చిన్న దేశమైన బంగ్లాదేశ్ 10 శాతం, చైనా 38 శాతం గార్మెంట్ తయారీ రంగంలో ముందున్నాయని మంత్రి చెప్పారు. ఈ పరిస్థితి మారాలన్నారు. స్థానికంగా దుస్తులను తయారు చేయడం వల్ల ఇతర దేశాలతో పోటీ పడాలని ఆయన సూచించారు. తద్వారా స్థానికులకు, ఈ రంగంలో ఉన్నవారికి మంచి ఉపాధి దొరుకుతుందని చెప్పారు. దేశంలో సీఎంలు అంతా పట్టణాల వెంట పరిగెడు తుంటే... సీఎం కేసీఆర్ మాత్రం పల్లెలు, పల్లె ప్రజలను, కులవృత్తులను పట్టించుకుంటున్నారని అన్నారు. వ్యవసాయాన్ని, రైతాంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా కులవృత్తులను ప్రోత్సహిస్తున్నారని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాలు భివృద్ధి చెందితేనే బంగారు తెలంగాణ సాధ్యమని గుర్తించిన సిఎం కెసిఆర్ అనేక కార్యక్రమాలతో నడిపిస్తున్నారన్నారు. అన్ని వర్గాల సంక్షే మమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.అందుకే తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. గాంధీజీ స్ఫూర్తితో 14 ఏళ్లు శాంతియుత పోరాటం చేసి తెలంగాణ సాధించిన నాయ కుడు కేసీఆర్ ఉన్నారన్నారు. సకల జనుల సమస్యలు తెలిసిన వ్యక్తి మన సీఎం అని, ఆయన పాలనలో అందరికీ న్యాయం జరుగుతోందని వివరించారు.ప్రజలసమస్యలు అన్ని పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.

## పశువైద్యం కోసం పెరిగిన వసతులు

### ఊపిరి పీల్చుకుంటున్న అన్నదాతలు

ఆదిలాబాద్,జూన్22 : మూగజీవాలకు వైద్యసేవలు మెరుగుపడనున్నా యని పశుసంవర్ధక అధికారులు అన్నారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన రోగాలు వచ్చిన సమయంలోనూ జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారులు, ప్రయోగశాల అధికారులు పశువులకు ఎలాంటి చికిత్స ఇవ్వాలో కూడా సూచించే వీలు కలుగుతందని అన్నారు. మారుమూల ప్రాంతం నుంచి జిల్లా, పట్టణప్రాంతాలకు చికిత్స నిమిత్తం వాహనాల్లో తీసుకొచ్చే అవసరం ఇక ఉండదన్నారు. ఈ విధానంతో మూగజీవా లకు సకాలంలో సేవలు అందడంతో పాటు రోగనిర్ధరణ కూడా తొం దరగా సాధ్యమవుతుంది. దీంతోపాటు పశువులను ఎవరికి అమ్మినా వారి పేరిట ఈ సమాచారాన్ని బదాలియించే వీలు కూడా ఇందులో ఉంటుందన్నారు. అలాగే గతంలో పశువులు ఎవరి వద్ద కొనుగోలు చేశారు.. ప్రస్తుతం ఎవరి వద్ద ఉన్నాయో సునాయసంగా తెలుసుకోవచ్చు.

## అమరవీరులకు నివాళులు అర్పించిన మున్సిపల్ కౌన్సిల్



జనగామ జూన్ 22 (ప్రజామంటలు): జనగామ మున్సిపల్ కౌన్సిల్ గురువారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అమరవీరుల నివాళులు ఘనంగా అర్పించారు. చైర్ పర్సన్ పోకల జమున అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ తెలంగాణ కోసం అమరులైన వారికి ప్రభుత్వం ఎటువంటి సహాయ సహకారాలు అందించడం లేదని, ఎటువంటి పదవులు కూడా ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి సంబంధంలేని తెలంగాణను వ్యతిరేకించిన నాయకులకు డబ్బున్న వారికి నేడు పెద్ద పెద్ద పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. తెలంగాణ వస్తే నీళ్లు నిధులు నియామకాలు వస్తాయని ఆనాడు సకల జనులు సమ్మె చేసి పోరాడి సాధించుకున్న తెలంగాణలో పదవులు ఒకే కుటుంబాన్ని అనుభవిస్తుందని, ఒక్కరితో తెలంగాణ రాలేదని సకల జనుల సమ్మె పాటుఆనాడు పార్లమెంటులో తెలంగాణ కోసం గలమెత్తిన సుష్మా స్వరాజ్ సహకారం వల్లే తెలంగాణ వచ్చిందని అన్నారు. తెలంగాణ అమరవీరులను వెంటనే అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ విషయమై తాళ్ల సురేష్ రెడ్డి మహంకాళి హరిశ్చంద్ర గుప్త మధ్య వాగ్వాదం జరిగింది. తదుపరి కౌన్సిలర్ బండ పద్మ మాట్లాడుతూ.... ఆనాడు తెలంగాణ కోసం నా భర్త బండ యాదగిరి రెడ్డి 365 రోజులు చౌరస్తాలో ఉండి పోరాటం చేసి ఎన్నో కేసులు పెట్టారని, జైలు పాలై తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాడని ఆరోజు అధికార పార్టీ నాయకులు వస్తుంటే ఉదయమే మా ఇంటికి వచ్చి అరెస్టు చేసే కూడా భయపడకుండా తెలంగాణ కోసం పోరాడితే మాకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ పేర్ని స్వరూప మాట్లాడుతూ.... తెలంగాణ కోసం ఉద్యమం చేసిన నాయకులను గుర్తించి మున్సిపల్ తరఫున వారిని చిరు సన్మానం చేయాలని కోరారు. కౌన్సిలర్ గుర్రం భారతి మాట్లాడుతూ.... తెలంగాణ కోసం అమరులైన వారిని గుర్తించాలని వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రజిత వైస్ చైర్మన్ రాంప్రసాద్ కౌన్సిలర్లు ఉడుగుల శ్రీలత, సుధా, అనిత, నాగరాజు, దయాకర్, పాండు, జూకంటి లక్ష్మి, రాంచందర్, సమద్, నీల రమ్య తదిరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ హత్యకు ముత్తిరెడ్డిదే బాధ్యత



జనగామ జూన్ 22 (ప్రజామంటలు): జనగామ జిల్లా బచ్చన్నపేట మండల పరిధిలో జరిగిన రిటైర్డ్ ఎం.పి.డి.ఓ, ఆర్.టి.ఐ, కార్యకర్త, మాదిగ సామాజిక వర్గానికి చెందిన నల్ల రామకృష్ణ హత్య వెనుక రాజకీయ ప్రోద్బలం ఉందని, నిందితుడు అధికార పార్టీ చెందిన వ్యక్తి కావడం, గతంలో హత్య చేసిన నేర చరిత్ర ఉండడం, అలాగే పోలీసులు ఏఫ్ ఐ ఆర్ నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించడం అందుకు సాక్ష్యంగా ఉన్నాయని ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. రామకృష్ణ హత్యను నిరసిస్తూ జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎం.ఆర్.పి.ఎస్. జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ అధ్వర్యంలో జరిగిన ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ....ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎమ్మెల్యే అయిన తరువాత జనగామ జిల్లా భూమాఫియాకు, భూ తగాదాలకు, హత్యలకు అడ్డగా మారిందని అన్నారు. ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అండదండలు చూసుకునే అంజయ్య రామకృష్ణను హత్య చేయడానికి పూనుకున్నాడని అన్నారు. రామకృష్ణ హత్యకు ముత్తిరెడ్డి నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నిజంగా ముత్తిరెడ్డికి నిజాయితీ ఉంటె అంజయ్య భార్య భాగ్యలక్ష్మిని జడ్ పి వైస్ చైర్మన్ పదవి నుండి ఇప్పటికీ ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. వారం రోజుల కావొస్తున్న రామక్రిష్ణ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని అన్నారు. తక్షణమే భాగ్యలక్ష్మి ని పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కేసు మీద హైకోర్టు సిట్టింగ్ జడ్జీ చేత విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. లేని యెడల మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఉద్యమాన్ని దశల వారీగా ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ, విహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, జిల్లా నాయకులు గుర్రం శాంసన్ మాదిగ, నిర్మాల భాస్కర్ మాదిగ, అల్వాల నర్సింగరావు మాదిగ, జెరిపోతుల సుధాకర్ మాదిగ, సందేన రవీందర్ మాదిగ, గువ్వల రవి మాదిగ, కొంపెల్లి అంబేద్కర్ మాదిగ, జిల్లా కో కన్వీనర్లు బోట్ల మహేష్ మాదిగ, ఇనుముల అనిల్ మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ, దర్శనాల రవి మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగలి నాగేష్, సురేష్ మహాజన, నల్ల అంజయ్య, అల్వాల అనిల్ కుమార్, అంతగల్ల మధు మాదిగ, అల్వాల రాజు మాదిగ, తుర్కపల్లి శ్రీనివాస్, కొంగరి రాములు, రాజు మాదిగ, ప్రతాప్ మాదిగ, గడ్డం సోమ రాజు,స్వామి,నాగరాజుమాదిగ,కరుణాకర్,రాజేష్, పాల్గొన్నారు.

## మహాదేవపూర్ లో అమరవీరుల సంస్మరణ



మహాదేవపూర్ జూన్ 22 (ప్రజామంటలు): మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సర్పంచ్ శ్రీపతి బాపు అధ్యక్షతన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు అమరుల సంస్మరణ కార్యక్రమంలో బారాస మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు పాల్గొని, అమరులకు పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అమరుల ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు అనంతరం మాట్లాడుతూ ఈనాడు తెలంగాణ అమరులను స్మరించుకొని హైదరాబాద్ లో అమరుల స్థూపాన్ని ఆవిష్కరించుకొని సందర్భంలో అమరుల ఆశయ సాధన కర్తవ్యంగా తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అమరుల స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధించిందని అన్నారు అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని మంథని నియోజకవర్గంలో అంబేద్కర్ ఆశయాలకే స్థానం లేకుండా చేశారని తెలంగాణ వస్తే ఏం వస్తది అన్నోళ్లే ఆలోచించేలా మంథని నియోజక వర్గాన్ని నాలుగు సంవత్సరాలలో ఎమ్మెల్యేగా పుట్ట మధు అభివృద్ధి చేసి చూపించాడని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత, ఎంపీపీ బి. రాణి బాయ్, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఎంపీటిసి రమాదేవి, భారాస మండల యూత్ అధ్యక్షులు అలీమ్ ఖాన్ మహిళ మంథని నియోజకవర్గ కేదారి గీత నియోజకవర్గ యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, భారాస సీనియర్ మండల నాయకులు పెండ్యాల మనోహర్, వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఆన్కారి ప్రకాష్, చల్ల ఓదెలు, శీలం లక్ష్మీనారాయణ, మెరుగు లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్న కేసీఆర్



జనగామ జూన్ 22 (ప్రజామంటలు): ఎఐసిసి, టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ కొమ్మూరి క్యాంపు కార్యాలయం నుండి జనగామ చౌరస్తా వరకు బైక్ లతో ర్యాలీగా వెళ్లి బి.ఆర్.స్ పార్టీ మోసాలకు నిరసనగా సిఎం కె.సి.ఆర్ పదితలలతో ఉన్న దిష్టిబొమ్మను దగ్నం చేసి అర్.డి.ఓ కార్యాలయంలో అండాలు కు బి.ఆర్.ఎస్. ప్రభుత్యం ప్రజలకు చేస్తున్న అవకతవకపై కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం జనగామ జిల్లా నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, పి ఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కోఆర్డినేటర్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, లీగల్ సెల్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు మాట్లాడుతూ ప్రజా ధనాన్ని వృధా చేస్తూ, తెలంగాణ వచ్చి పదేళ్లు పూర్తవకముందే, ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదేళ్లకే బిఆర్ఎస్ పార్టీ తన రాజకీయ లబ్దికోసం దశాబ్ది ఉత్సవాలంటూ ఆర్భాటంగా పలు కార్యక్రమాలు చేపట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టూరి శ్రీనివాస్, ఎస్.సి. సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ చేన్నో జు విజయ లక్ష్మి, పిట్టల సతీష్, బండారు శ్రీనివాస్, జాయ మల్లేష్, ఎస్.టి. సెల్ జనగామ పట్టణ అధ్యక్షులు కోటా నాయక్, అర్షద్ రహమాన్, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా నాయకులు గందమల్ల కమలాకర్, పిడుగు రమేష్ , సభావత్ శ్రీను,ముని బేగం, కర్రె ఉదయ్, బిర్రు సత్యనారాయణ, మోటే మల్లేష్, తాటి కనుక స్వామి, యండి ఇస్మాయిల్, కొమ్మూరి యువసేన జనగామ మండల అధ్యక్షులు బక్క ప్రవర్దన్, ఉపాధ్యక్షులు గాజుల రాజు, బైరగొని రఘు గౌడ్, సుంకరి శేఖర్, డానియల్, వల్లాల భానుచందర్, మచ్చుపహాడ్ గ్రామ నాయకులు రాజు, ఐలయ్య, బల్బీర్ సింగ్, ఇంద్రసింగ్ పాల్గొన్నారు.

## రాజకీయం కోసం కెసిఆర్ ఏదైనా మాట్లాడుతారు

### భూమలు విలువకు ప్రభుత్వానికి సంబంధం ఏమిటి

### కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్22: రాజకీయ అవసరాల కోసం కేసీఆర్ ఏదైనా వాడుకుంటారని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సెటైర్లు వేశారు. తెలంగాణలో భూముల విలువ పెరగడానికి.. కేసీఆర్ ప్రభుత్వాని కి సంబంధం ఏంటని అన్నారు. భూముల విలువ పెరిగితే భూ నిర్వాసితులకు పెరిగిన ధర ప్రకారం పరిహారం ఎందుకు ఇవ్వట్లేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణను అభివృద్ధి చేసిందే టీడీపీ అని చంద్రబాబు అన్నారని, ఈ విషయాన్ని కూడా కేసీఆర్ ఆమోదిస్తారాఅని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

# తెలంగాణ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

### ప్రభుత్వ ప్రతి పథకంలో మొదటి ప్రాధాన్యత అమరవీరులకు కల్పిస్తాం

### తెలంగాణ అమరవీరుల సంస్కరణ దినోత్సవం

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



జనగామ జూన్ 22 (ప్రజామంటలు): జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం తెలంగాణ అమరవీరుల సంస్కరణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరైన మాట్లాడుతూ.... పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అమరవీరుల పాత్ర కీలకమైనదని వారి ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. గత 22 రోజులుగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని తీసుకొని ఘనంగా పండుగ వాతావరణంలో ఆ కార్యక్రమాలను విజయవంతం చేశామని ప్రభుత్వం 9 సంవత్సరాల లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి దేశానికె ఆదర్శప్రాయంగా ఉందని అన్నారు తెలంగాణ రాక ముందుకు వచ్చిన తర్వాత తేడాలను వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించామని అన్నారు స్వతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ రీతిలో తెలంగాణ ఉద్యమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు తెలిపారు. అమరులను స్మరించుకుంటూ వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ రుణాలు, తదితర పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్కు సూచించారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ పాగాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ.... అనేక ఉద్యమాల పోరాట ఫలితం తెలంగాణ రాష్ట్రం అని అమరుల త్యాగాలకు ఏం చేసినా తక్కువే అని అన్నారు దేశం గర్వించదగ్గంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఎడవల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అమరుల త్యాగాల వల్ల ప్రస్తుతము ప్రశాంత తెలంగాణలో ఉన్నామని వారి త్యాగాలకు స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ముందుకు ఉమ్మడి రాష్ట్రంలో అనేక ఇబ్బందులకు గురయ్యామని నీళ్ళు, నిధులు, నియామకాలలో తీవ్ర అన్యాయం జరిగిందని గుర్తుకు చేశారు. ప్రతి విషయంలో అణిచివేత, కుట్రపూరిత ధోరణితో ఉండేవారని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం కోసం ఉద్యోగ సంఘాలు ప్రజా సంఘాలు పాత్రికేయులు అనేక వర్గాల ప్రజలు ఒకతాటిపై ఉద్యమం సకల జనుల సమ్మె చేసి తెలంగాణ సాధించారని ప్రస్తుతం స్వేచ్ఛ వాతావరణం లో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలలో ఉద్యోగులు కూడా ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తున్నారని తెలిపారు. అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అంతకుముందు అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించి మౌనం పాటించారు. కార్యక్రమం అనంతరం అమరవీరుల కుటుంబాలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్, డిసిపి సీతారాం, శ్రీకాంతాచారి తండ్రి, అమరవీరుల కుటుంబ సభ్యులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బౌద్ధనగర్ లో ఇంటింటికి బీజేపీ

### 9 ఏండ్ల మోదీ పాలనపై కరపత్రాల పంపిణీ

సికింద్రాబాద్ జూన్ 22 (ప్రజామంటలు): ఇంటింటికి బీజేపీ నినాదంతో గురువారం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్ డివిజన్ లో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ఆధ్వర్యంలో డివిజన్ లో పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రధాని మోదీ గత 9 ఏండ్ల కాలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు సంబందించిన వివరాలు కలిగిన కరపత్రాలను పంపిణీ చేశారు. మధురానగర్ కాలనీ బూత్ నెంబర్ 56 లో బీజేపీ నేత మేకల కీర్తి హర్షకిరణ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎస్.ఆనంద్, మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు కయ్యం పాషా, గణేశ్, మహేశ్, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

### రాష్ట్ర పథకాల్లో కేంద్రం వాటా ఉంది:జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ, సారంగపాణి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్దిలో కేంద్ర



ప్రభుత్వ వాటా ఉందని, కాని ఈ విషయం చెప్పకుండా సీఎం కేసీఆర్, మంత్రులు అంతా తమ ప్రభుత్వ గొప్పతనమని చెప్పుకోవడం సిగ్గు చేటని, సికింద్రాబాద్ మహంకాళి బీజేపీ జనరల్ సెక్రటరీ మేకల సారంగపాణి ఈసందర్భంగా మాట్లాడుతూ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా పేదలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నగరానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని చెప్పారు. ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేక పోయిందని చెప్పారు. కనీసం చిన్న చిన్న కుటీర పరిశ్రమలను తీసుకువచ్చినా.. మహిళలకు ఉపాధి, యువతకు జీవనోపాధి కలిగేదన్నారు. ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే వారి కోసం ఏమీ చేయలేకపోవడం అతని అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. వానాకాలంలో వచ్చే వర్షాలతో వచ్చే సమస్యలకు పరిష్కారమార్గం చూపించినట్లుగా లేదు. నిన్న కురిసిన చిన్నపాటి వర్షానికే డివిజన్ లోని కొన్ని ప్రాంతాల్లో నీరు నిల్వఅయ్యిందన్నారు. నాలాలు, రహదారులు అద్వాన్నంగా తయారయ్యాయన్నారు. వర్షాలు ప్రారంభంమైతే ఇంకా చాలా సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు.

## మిర్చితో నష్టం..పత్తితో కలసి వచ్చేనా?

### మరోమారు పత్తివైపు మొగ్గు

ఆదిలాబాద్,జూన్22 : అమ్మబోతే అడవి.. కొనబోతే కొరివి.. అన్న చందంగా మారింది మిర్చి రైతుల పరిస్థితి. ప్రభుత్వాల అసమర్థత కారణంగా ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడారు. కనీసం పండించిన పంటను అమ్ముదామంటే మార్కెట్లో కొనేవారు కరవయ్యారు. దిక్కుతోచక పంటను కొందరు స్వయాన తగులబెట్టి తమ కడుపు మంటను వెళ్లగక్కారు. మరికొందరు కూలీ కూడా వెళ్లదని పంటను చేలల్లోనే వదిలేసారు. చేసేది లేక నిస్సహాయంగా ఆగ్రహాన్ని, ఆవేదనను తమలోనే అణచివేసుకున్నారు. దీంతో ప్రస్తుతం మళ్లీ మిర్చివేయాలంటేనే భయపడుతున్నారు. దీంతో మరోమా రుపత్తి వేసేందుకు రైతులు సమాయత్తం అయ్యారు. పంటను మార్కెట్‌కు తరలిస్తే ఖర్చులు కూడా వెళ్లక మిరప రైతు కుదేలు అయ్యారు. మిరపపంట సాగుకు తగ్గట్లు మార్కెట్ సౌకర్యం లేకపోవడం, రోజురోజుకు ధర తగ్గడం వల్ల మిరప పంట సాగుచేసిన రైతులకు శాపంగా మారింది. పత్తి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ప్రభుత్వం సూచించిన మేరకు అన్నదాతలు పంట మార్పిడికి శ్రీకారం చుట్టారు. దీనికితోడు జిల్లాలో మిరప పంటకు అనువైన నేలలు ఉండటంతో ఎక్కువ మంది రైతులు పత్తికి బదులు మిరప వైపు మొగ్గుచూపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పత్తి, వరి పంటల తర్వాత మూడో పంటగా మిరప సాగు చేయడం విశేషం. దిగుబడులు ఆశాజనకంగా ఉన్నా.. అందుకు తగ్గట్లు ధర లేకపో వడం మిరప రైతులను కుదేలు అయ్యేలా చేసింది. స్థానికంగా మిరప పంటను కొనుగోలు చేసేందుకు మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో జిల్లా రైతులు పక్క రాష్ట్రంలోని నాగ్‌పూర్ మార్కెట్‌పై ఆధారపడ్డారు. గతేడాది పలికిన ధరే ఈసారి పలుకుతుందని.. కష్టాలు తీరుతాయని కౌలుకు తీసుకొని కొందరు పంట సాగు చేశారు. మిర్చి ద్వారా నష్టపోయిన రైతులు ఇప్పుఉడ పత్తిద్వారా అదృష్టం పరీక్షించుకోబోతున్నారు.

## బంగారు తెలంగాణ అభివృద్ధి లక్ష్యం

### సంక్షేమంలోమనమే ముందు : ఎమ్మెల్యే

జనగామ,జూన్22 : తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందకు కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. అందుకే అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగానే రైతాంగానికి ఎకరాకు రూ.10వేలు అందించడంతో పాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీమాంధ్ర పాలకులు 60 ఏళ్లలో చేయని అభివృద్ధి పనులను కేసీఆర్ ప్రభుత్వం తొమ్మి ళ్లలో చేసిందని అన్నారు. సీమాంధ్ర పాలనలోనే తెలంగాణ ప్రాంతం వెనుకబాటుకు గురైందని దీంతో అభివృద్ధి జరుగలేదని అన్నారు. రాష్ట్రంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు సీసీ రోడ్లతో పాటు తారురోడ్లను నిర్మించేందుకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తున్నట్లు అయన తెలిపారు. చేపట్టే పనులను నాణ్యతతో కూడిన విధంగా చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే సహించేదిలేదని అభివృద్ధే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ,కమ్యూనిస్టులకు కాలం చెల్లింది

మహబూబ్‌నగర్,జూన్22 : కాంగ్రెస్, కమ్యూనిస్టులు తమ మౌలిక సిద్ధాంతాలు వదిలేసి రాజకీయం చేస్తున్నారని జాతీయ బిసి కమిషన్ సభ్యుడు, బిజెపినేత ఆచారి ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోతోందని, బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీ ఎదుగుతోందని చెప్పారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూపంపిణీ, రైతుల రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు బీజేపీ ప్రత్యేక ఉద్యమం చేపడుతుందని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థిక సాయం అందించి ఆదుకుంటోందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సాయం అందించటంతో పాటు గ్రామీణ వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

## తెలంగాణ సాధనలో అమరవీరుల పాత్ర కీలకం

### వారి కుటుంబాలను సన్మానించిన మంత్రి ఎర్రబెల్లి

జనగామ,జూన్22 : తెలంగాణ సాధనలో అమరవీరుల పాత్ర కీలకమైనదని.. వారి ప్రాణత్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనగామ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశంలో నిర్వహించిన అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో మంత్రి ఎర్రబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 9 ఏండ్లలో జరిగిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇంటింటికీ గృహలక్ష్మి, దళితబంధు, బీసీ రుణాలు, తదితర పథకాల్లో అమరవీరుల కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్‌కు ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి సూచించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో విజయవంతంగా జరుపుకున్నామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ రాక ముందు వచ్చిన తర్వాత ఉన్న తేడాలను వివరిస్తూ గత 22 రోజులుగా ప్రజల్లో అవగాహన కల్పించామని చెప్పారు. స్వతంత్ర ఉద్యమంలో మహాత్మాగాంధీ రీతిలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారని అన్నారు. అంతకుముందు అమరవీరుల స్తూపానికి మంత్రి ఎర్రబెల్లి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబసభ్యులను మంత్రి సన్మానించారు. కార్యక్రమం అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ÷లంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి స్వగ్రామమైన జనగామ జిల్లా దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామంలో శ్రీకాంతాచారి విగ్రహానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నూతనంగా నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించారు. మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సన్మానించారు. మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం వస్తే ఏం కావాలని కోరుకుని బలిదానాలకు పాల్పడ్డారో.. అవన్నీ కూడా సీఎం కేసీఆర్ వల్ల సాధ్యమయ్యాయని అన్నారు. అమరవీరుల కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. శ్రీకాంతాచారి కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు ఇచ్చి అండగా నిలబడిందని గుర్తు చేశారు. శ్రీకాంతాచారి నానమ్మకి పోయిన స్థానిక సంస్థల సమయం లో ఎంపీటీసీగా అవకాశం ఇచ్చి వారిని గౌరవించామని తెలిపారు. గొల్లపల్లిలో శ్రీకాంతాచారి పేరిట ఆడిటోరియం కూడా నిర్మిస్తానని తెలిపారు.



## దశాబ్ది ఉత్సవాలు పేరిట కేసిఆర్ ప్రజా ధనం వృధా

### మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

హుస్నాబాద్ జూన్ 22 (ప్రజామంటలు): హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో టీపీసీసీ ఆదేశాల మేరకు దశాబ్ది దగా పేరిట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హుస్నాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించిన అనంతరం, కెసిఆర్ వైఫల్యాలను ఎండగడుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.... మాయమాటలు చెప్పి, మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తెలంగాణ ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. అధికారంలోకి వచ్చాక నెరవేరుస్తానన్న కేజీ టూ పీజీ ఉచిత విద్య, ఫీజు రీయింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, పోడు పట్టాలు, రైతు రుణ మాఫీ, మైనార్టీలకు, ఎస్సీ, ఎస్టీలకు 12 % రిజర్వేషన్లు లాంటి హామీల్లో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. గ్రామాల్లో పర్యటిస్తున్న తనకు ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. లక్ష ఎకరాలకు నీరు అందిస్తానని, హుస్నాబాద్ నియోజకవర్గంలో ఒక్క ఎకరానికి కూడా నీరు అందించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాం లో శంఖుస్థాపన చేసిన గౌర వెల్లి ప్రాజెక్టు ను పూర్తి చేయక పోగా, గండిపల్లి ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా తీయ లేదన్నారు. ఎన్నో కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు అక్కరకు రాకుండా పోయిందని అన్నారు. బీసిల్లోని కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి లక్ష సాయం అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం కావాలనే సర్వర్ పని చేయకుండా చేస్తే , ప్రజలు మీ సేవ సెంటర్ ల వద్ద పడిగాపులు గాస్తున్నారని అన్నారు. ప్రజల నుండి వస్తున్న దరఖాస్తుల డబ్బుల ను ప్రభుత్వం



ధండుకుంటుందని అన్నారు. దళిత బంధు, బిసి బంధు అని చెప్పి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. కేసీఆర్ కు ఎన్నికలు వస్తేనే ప్రజల సంక్షేమం గుర్తుకు వస్తుందని అన్నారు. హుజూరాబాద్ ఉప ఎన్నిక కొరకే దళిత బంధు తీసుకు వచ్చాడని అన్నారు. ప్రజల్ని మభ్య పెట్టేందుకు కేసీఆర్ పథకాలు తీసుకు వస్తున్నాడన్న విషయం ప్రజలు గుర్తించారని అన్నారు. అన్ని రకాలుగా తెలంగాణ ప్రజానీకాన్ని దగా చేసిన బీఆర్ ఎస్ ప్రభుత్వానికి ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని, కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి తో పాటుగా పిసిసి సభ్యులు కేడం లింగ మూర్తి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందుతో పాటుగా ఆరు మండలాల అధ్యక్షులు, హుస్నాబాద్ మున్సిపల్ ట కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, సింగిల్ విండో డైరెక్టర్లు మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి లు, మాజీ ఎంపిటిసి లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి

### ఇతరవృత్తుల్లో స్థిరపడుతున్న మహిళలు

### ఇప్పటికే మూతపడుతున్న సంస్థలు

నిజామాబాద్,జూన్22 : జిల్లాలో బీడీ పరిశ్రమ ప్రస్తుతం మారిన పరిస్థితుల కారణంగా తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోంది. రోజురోజుకూ బీడీ పరిశ్రమ బలహీన పడుతుండటం కార్మికులకు శాపంగా మారుతోంది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారాలు, సిగరెటc వినియోగ ప్రాబల్యం పెరగడం లాంటి అంశాలన్నీ బీడీ పరిశ్రమను దెబ్బతీస్తూ వస్తున్నాయి. వేలాది మంది బీడీ కార్మికులకు ఉపాధిపై భరోసా రోజురోజుకూ కరవవుతున్న క్రమంలో ప్రభుత్వం బీడీ కార్మికులు, వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకొచ్చింది. పొగాకు దుష్ఫలితాలపై సమాజంలో అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం లక్షలాది మంది బీడీ కార్మికుల జీవనాన్ని ప్రభావితం చేస్తోంది. కారణం.. బీడీ పరిశ్రమ కేంద్రీకృతమైన ఈ ప్రాంతంలో ప్రత్యామ్నాయ ఉపాధి కరవైంది. బీడీ వినియోగం తగ్గిపోవడంతో ఈ పరిశ్రమ యజమానులు ఉత్పత్తిని తగ్గిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో బీడీకి డిమాండ్ వారిపై ఆధారపడి జీవిస్తున్న వారందరికీ స్వయం ఉపాధిపై, వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి తాత్కాలిక ఉద్యోగులుగా తీసుకోనున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిని నమ్ముకొని వీరంతా జీవనం సాగిస్తున్నారు. బీడీ పరిశ్రమ సంక్షోభంలో నెట్టుకొస్తున్న తరుణంలో ప్రభుత్వం వీరికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో బతుకులు బాగుపడ నున్నాయి. బీడీ కార్మికులతో పాటు వారిపై ఆధారపడ్డ వారందరికీ స్వయం ఉపాధి దినసరి ఉద్యోగాలుగా పనులు చేసేందుకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జిల్లాలో వేల మంది కార్మికులతో పాటు వారిపై ఆధారపడుతున్న దాదాపు మరో 1.50 లక్షల మందికి ఉంటారని కార్మికశాఖ అధికారులు అంచనా వేశారు.వారందరికీ స్వయం ఉపాధి పొందేందుకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఉద్యానవనం (పండ్లు, పూలు, కూరగాయల సాగు), కోళ్ల పరిశ్రమ, గేదెలు, గొర్రెల పెంపకం, కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ, చేతి వృత్తులు, అగర్‌బత్తుల తయారీ, పాపడ్, పచ్చళ్ల తయారీపై శిక్షణ ఇవ్వనున్నారు. వీటితో పాటు వివిధశాఖల్లో దినసరి ఉద్యోగాలుగా పనులు చేసేందుకు కూడా శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో టైలరింగ్, బ్యూటీషియన్, బ్యాంకింగ్,÷నాన్స్, బీమా ఏజెంట్లు, ఆసుపత్రుల్లో సేవలు, మెడికల్ ల్యాబ్ టెక్నిషీయన్స్, పశువైద్య సేవలపై శిక్షణ ఇవ్వనున్నారు. బీడీ కంపెనీలు ఎప్పుడు మూతపడుతున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. బీడీలు చుట్టడమే జీవనాధారంగా ఉన్న అనేక కుటుంబాల భవితవ్యం ప్రశ్నార్థకం అవుతుంది. ఇప్పుడు స్వయం ఉపాధిపై శిక్షణ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. వీటితో పాటు స్వయం ఉపాధి పొందేందుకు రుణ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

## ఇష్టారాజ్యంగా నీటిశుద్ధి ప్లాంట్ల ఏర్పాటు

### నీటిప్లాంట్లతో జోరుగా వ్యాపారం

సిరిసిల్ల,జూన్22 : నీటిశుద్ధి కేంద్రాల ఏర్పాటులో నిర్వాహకులు నిబంధనలు పాటించడం లేదు. ఇళ్ల సమీపంలోనే గొట్టపుబావులను తవ్విస్తూ అనుమతులు లేకుండానే కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎండలు పెరగడంతో ప్రతి ఒక్కరు డబ్బా నీళ్లను వాడుతున్నారు. జిల్లాలో ఇప్పటికే వందలాది నీటిశుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వ్యక్తి పర్యవేక్షణలో వివిధ రసాయనాలను కలిపి నీటిని శుద్ధి చేయాల్సి ఉండగా అవేమీ పట్టించుకోవడం లేదు. ఫలితంగా నీటిలో ఉండే ఖనిజలవణాలు, పోషకాలు పూర్తిగా తొలగిపోతున్నాయి. ఇలాంటి నీరు తాగడంతో కొద్ది రోజులకే ఎముకలు, కీళ్ళ సంబంధిత వ్యాధులు సోకుతాయని నిపుణులు పేర్కొంటున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో తాగునీటికి తీవ్ర ఎద్దడి నెలకొనడంతో కరవులోనూ కొందరు వ్యాపారులు శుద్ధజలం పేరిట సొమ్ముచేసుకున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా నీటిదందా కొనసాగుతోంది. ఈ నీటిని తాగిన ప్రజల ఆరోగ్యం మెరుగుపడకపోగా మరింత క్షీణించే పరిస్థితి నెలకొంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలో వినియోగం ఎక్కువగా ఉండటంతో పాటు శుభకార్యాలు ఎక్కువగా జరిగే ప్రస్తుత వేసవిలో సాంకేతికకు తిలోదకాలు



ఇస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కొందరు చల్లని నీటి పేరుతో మరింతగా సొమ్ముచేసుకుంటున్నారు. చల్లని నీటి క్యాన్‌కు రూ.20నుంచి రూ.40వరకు వసూలు చేస్తున్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే సంబంధిత పురపాలక, నగరపాలక సంస్థలతోపాటు గ్రామ పంచాయతీ, వాణిజ్య పన్నులు, రెవెన్యూ, ఆహార నియంత్రణశాఖ, భూగర్భజలవనరుల శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలి. చాలామంది నిర్వాహకులు పన్నులను ఎగ్గొట్టడంతో ప్రభుత్వ ఖజానాకు చిల్లు పడుతుంది. ఇంత జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

## సచివాలయం ముందు అమరుల కుటుంబాల ఆందోళన

### స్మారక ఆవిష్కరణకు ఆహ్వానం అందకపోవడం దారుణం

### మా బిడ్డల బలిదానాలు గుర్తించరా అంటూ ఆవేదన

హైదరాబాద్,జూన్22 : సచివాలయం దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసన తెలుపుతున్న అమరవీరుల కుటుంబసభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. అమరవీరుల స్థూపం ఆవిష్కరణకు తమను ఆహ్వానించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను విస్మరించారంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఒకవైపు తెలంగాణ దశాబ్ది వేడుకల ముగింపు సమావేశాలు కొనసాగిస్తూనే.. ఇంకొకవైపు అమరవీరుల దినోత్సవం జరుపుతున్నారు. అందులో భాగంగా అమర జ్యోతిని సాయంత్రం సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారు.

## తెలంగాణ అమరులకు సైబరాబాద్ పోలీసులు నివాళి

### త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి

హైదరాబాద్,జూన్22 : అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలని ఏసీపీ మట్టయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రోజున సైబరాబాద్ సీపీ ఆఫీసు లాన్ లో తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ సైబరాబాద్ పోలీస్ సిబ్బంది మౌనంపాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్టేట్ ఆఫీసర్ ఏసీపీ మట్టయ్య మాట్లాడుతూ.. సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించడం జరిగిందన్నారు. తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవిం చిందన్నారు. దశాబ్దాల పోరాటం, ఎందరో ప్రాణాల త్యాగ ఫలితంగా తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసుకోగలిగారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు సారథ్యంలో నేడు దేశం లోనే తెలంగాణ పోలీసులు అన్ని విభాగాల్లో ముందున్నారన్నారు. తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. తెలంగాణ పోలీసులు ప్రజల శాంతి భద్రతలను కాపాడటానికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. దేశంలోనే తెలంగాణ సేఫెస్ట్ ప్లేస్ గా ఉందన్నారు. నివాళులర్పించిన వారిలో సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, ఆర్ ఐ అడ్మిన్ అరుణ్ కుమార్, ఆర్ ఐ హిమకర్, ఆర్ఐ యాదయ్య, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు కెసిఆర్ నగర్‌ను ప్రారంభించిన సిఎం

సంగారెడ్డి,జూన్22 : సంగారెడ్డి జిల్లా కొల్లూరులో రెండోదశ కింద చేపట్టిన ఆసియాలోనే అతిపెద్దదైన కేసీఆర్ నగర్ 2 బీహెచ్‌కే డిగ్నిటీ హౌసింగ్ కాలనీని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. ఆరుగురు లబ్దిదారులకు లాంఛనంగా ఇండ్ల పట్టాలను అందజేశారు. అంతకుముందు డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. సుమారు 60 వేల మంది ఆవాసం ఉండేలా ఒకేచోట ఏకంగా 15,660 ఇండ్ల నిర్మాణాన్ని తెలంగాణ సర్కారు చేపట్టింది. నిరుపేదల కోసం సకల సౌకర్యాలతో కొల్లూరులో ఈ ఆదర్శ టౌన్‌షిప్‌ను నిర్మించింది. నాణ్యతలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా కార్పొరేట్ హంగులతో పేదల కోసం కలల సౌధాలను నిర్మించింది. రూ.1,489.29 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టులో కార్పొరేట్ అపార్ట్‌మెంట్లకు తీసిపోకుండా సకల హంగులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కొండల్ వద్ద నిర్మించిన మేధా గ్రూప్ రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గురువారం ప్రారంభించారు. దేశంలోనే పెద్ద రైల్వేకోచ్ ఫ్యాక్టరీని రూ.1000కోట్లతో మేధా గ్రూప్ నిర్మించింది. ఫ్యాక్టరీతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2200 మందికి ఉపాధి లభించనున్నది. రైల్ కోచ్‌ల తయారీ, ఎగుమతులకు కేంద్రంగా నిలువనున్నది. కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన అనంతరం సీఎ కేసీఆర్ కర్మాగారంలో మిషన్లను పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్వాహకులు వాటి పనితీరును సీఎంకు వివరించారు. కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, చేవేళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి ఉన్నారు.

## తెలంగాణ అమరులకు నేతల అంజలి

### అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్న మంత్రులు

### హన్మకొండలో కాళోజీ తదిరులకు నివాళి

హైదరాబాద్,జూన్22 : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో చివరి రోజైన గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రగతిలో అమరుల త్యాగనిరతి ప్రకాశిస్తున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులకు మంత్రి వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు. అమరుల త్యాగం అజరామరమని, వారి స్ఫూర్తి ప్రజ్వలిత దీప్తి అని చెప్పారు. ఉద్యమ ధ్రువ తారలకు ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. అలాగే హనుమకొండలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేశ్, పెద్ది సుదర్శన్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, సీపీ రంగనాథ్‌తో కలిసి అదాలత్ సెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. తెలంగాణ గర్వించదగ్గ మహనీయులు కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది అమరవీరుల త్యాగాలతో ఏర్పడిందన్నారు. అసువులు బాసిన అమరవీరులను మనం మరచిపోలేమని, ఇప్పటికీ ఉద్యమ రోజులు గుర్తు వస్తే బాధగా అనిపిస్తుంద న్నారు. తాము నష్టపోయిన తర్వాతి తరాలు తెలంగాణ రాష్ట్రంలో బాగుపడాలి అని వీరమరణం పొందారని, వారికి మనం ఏమి చేసినా తక్కువేనన్నారు. కానీ, వారికి అన్ని విధాలా రాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ఉద్యమ సారథి, నేటి సీఎం కేసీఆర్ అండగా నిలబడ్డారన్నారు. అమరవీరులను, అమరవీరుల కుటుంబాలను సీఎం కేసీఆర్ గుర్తించారని, తెలంగాణ అమరవీరుల పథకం 576 మందికి ఉద్యోగాలు కల్పించారన్నారు. వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల స్మృతికి ఘనంగా నివాళులు అర్పించేందుకు, అమరుల త్యాగాలను స్మరించేందుకు హైదరాబాద్‌లో మహాస్మృతి కేంద్రా న్ని, స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలని కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు.

# మైసూరు ప్యాలెస్‌లో చంద్రముఖి షూట్

## పి.వాసు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సీక్వెల్






చంద్రముఖి' సంచలనాల గురించి చెప్పాల్సిన పనిలేదు. సౌత్ లో ఈ సినిమా మంచి విజయం సాధిం చింది. 'లక లక లక' అంటూ రజనీకాంత్ చేసిన సందడని ప్రేక్షకులు మర్చిపోలేరు. ఇప్పుడీ సినిమాకి పి. వాసు సీక్వెల్ కూడా తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. మొదటి భాగంలో రజనీకాంత్ పోషించిన పాత్రని రెండవ భాగంలో రాఘవ లారెన్స్ పోషిస్తున్నారు. జ్యోతిక పాత్రని కంగనా రనౌత్ పోషిస్తుంది.

ఇక ఈ సినిమా షూటింగ్ మేజర్ పార్టు అంతా మైసూర్ ప్యాలెస్ లోనే జరిపారు. కథ అంతా దాదాపు ఈ ప్యాలెస్ చుట్టూనే తిరుగుతుందని తెలుస్తోంది. ప్రపంచ కట్టడాల్లో ఈ ప్యాలెస్ కి ఎంతో ప్రత్యేక స్థానం. భారతదేశంలోకెల్లా అతి పెద్ద భవనాల్లో ఇదొకటి. పురావస్తు సంగ్రహాలయంగా మార్చారు. దీనికి చాలా ప్రత్యేకత ఉంది. సినిమాలో ఇప్పుడా ప్రత్యేకతని హైలైట్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. అవసరం మేర సినిమాటిక్ లిబర్టీ తీసుకున్నారు. ఒడయార్ల స్వాధీనంలో ఉన్న ఆభరణాలు.. అద్భుతమై న చిత్రపటాలు ఇక్కడ ప్రసిద్ధి చెందినవి. బంగారంతో చేసిన రాజసింహాసనం.. రాజదర్బారు.. కల్యాణ మండపం ప్రతీది ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. ప్రధాన ద్వారం దగ్గర భారతీయ.. యూరోపియన్ శైలిలో చెక్కిన శిల్పాలు ఉన్నాయి. ప్రతి ఆదివారం సాయంత్రం.. పండగ రోజుల్లో విద్యుద్దీపాలంకరణలతో మరింత శోభాయ మానంగా ప్యాలెస్ ఉంటుంది. ఇలా ఇన్ని ప్రత్యేకతలు కట్టడానికి ఉండటంతో స్టోరీ నేపథ్యానికి ఆధారంగా చేసుకుని తెరకెక్కించారు. చంద్రముఖి కథ కూడా అందమైన పెయింట్..ఆభరణాల చుట్టూనే తిరుగుతుంది. సీక్వెల్ కి కూడా అదే నేపథ్యాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్యాలెస్ కి అతీతంగా కొన్ని సన్నివేశాలు చిత్రీకరించినట్లు సమాచారం. ప్రత్యేకంగా ఇలాంటి ప్యాలెస్ ఒకటి సెట్ లా ఏర్పాటు చేసి అక్కడ మమ్మీలు ఏర్పాటు చేసి ఆత్మలకు సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించారుట. వాస్తవ ప్యాలెస్ కి ఆరకమైన చరిత్ర లేదు. కానీ డ్రమటైజేషన్ లో భాగంగా ఈ రకమైన లిబర్టీ తీసుకున్నట్లు తెలుస్తోంది. మరి సినిమాలో వాటిని ఎలా హైలైట్ చేస్తారో చూడాలి. వాస్తవానికి తొలి భాగంలో ఆత్మల్ని ఎక్కడా చూపించలేదు. ఆరకమైన అనుభూతిని మాత్రమే కల్గించారు. కానీ సీక్వెల్ ని మాత్రం మరింత హారర్ గా మారుస్తున్నట్లు తెలుస్తుంది.

# మంటపుట్టిస్తున్న గుంటూరు కారం

## అడుగడుగునా అవాంతరాలతో గందరగోళం




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న గుంటూరు కారం సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యి చాలా కాలం అయ్యింది. ప్రాజెక్ట్ ప్రకటించిన చాలా కాలానికి సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యింది. షూటింగ్ ప్రారంభం అయిన తర్వాత ఏదో ఒక సమస్య కారణంగా ఆగుతూ వచ్చింది.షూటింగ్ కి బ్రేక్ వచ్చిన ప్రతి సారి కూడా స్క్రిప్ట్ లో ఏదో ఒక మార్పును చేస్తున్నారంటూ వార్తలు వచ్చాయి. ఒక సారి మహేష్ సూచన మేరకు.. మరోసారి త్రివిక్రమ్ ఆలోచన అంటూ స్క్రిప్ట్ లో చాలా మార్పులు చేర్పులు అన్నట్లుగా ఆ మధ్య పదేపదే స్క్రిప్ట్ గురించి పుకార్లు షికార్లు చేశాయి.ఆ తర్వాత సంగీత దర్శకుడి గురించి పెద్ద ఎత్తున చర్చ జరిగింది. థమన్ విషయంలో మహేష్ బాబు సంతృప్తిగా లేడని... ఆయన కొత్త సంగీత దర్శకుడిని ట్రై చేయాలి అనుకుంటున్నాడు అంటూ వార్తలు వచ్చాయి. కానీ కొన్ని కారణాల వల్ల త్రివిక్రమ్ మాత్రం థమన్ ను వదిలేది లేదు అన్నాడట. మహేష్ బాబును ఒప్పించి మరీ థమన్ ను సంగీత దర్శకుడిగా కంటిన్యూ చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయం పక్కన పెడితే ఇప్పుడు పూజా హెగ్డే ను పక్కన పెట్టి సెకండ్ హీరోయిన్ గా తీసుకున్న శ్రీలీలను మెయిన్ హీరోయిన్ గా తీసుకోవాలని సూచించాడట. థమన్ విషయంలో మహేష్ రాజీ పడ్డాడు కనుక శ్రీలీల విషయంలో కచ్చితంగా రాజీ పడే అవకాశం లేదు అంటున్నారు. త్రివిక్రమ్ ఈసారికి హీరోయిన్స్ విషయంలో రాజీ పడక తప్పదు అన్నట్లుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మొత్తానికి గుంటూరు కారం ఏం జరుగుతుందో తెలియక అభిమానులు గందరగోళానికి గురి అవుతున్నారు.

# ఇదే రామాయణమండీ..!

## రామయణ్ లక్ష్మణపాత్రధారి మండిపాటు



ఆదిపురుష్ సినిమా విడుదలై వారం రోజులు అవుతోంది. అయినా కూడా ఆ మూవీపై ట్రోల్స్ విమర్శలు తగ్గడంలేదు. అసలు ఈ మూవీ టీజర్ విడుదల చేసినప్పటి నుంచి విమర్శలు వస్తూనే ఉన్నాయి. కానీ సినిమా విడుదలయ్యాక మరింత ట్రోల్స్ ఎక్కువయ్యాయి. సినిమా అసలు రామాయణంలా లేదని కొందరు విమర్శిస్తుంటే డైలాగులు బాగాలేవని కొందరు రావణాసురుడి అవతారం సరిగా లేదని ఇలా ఒకటేంటి చాలా విమర్శలు ఉన్నాయి. తాజాగా సెలబ్రెటీలు సైతం ఈ మూవీపై విమర్శలు కురిపిస్తున్నారు. నిన్నటికి నిన్న ఇండియన్ సూపర్ హీరో శక్తిమాన్ నటుడు ముఖేష్ ఖన్నా విమర్శలు కురిపించగా తాజాగా ప్రముఖ టీవీ నటుడు సునీల్ లాహ్రీ కూడా ఆదిపురుష్ పై మండిపడ్డారు. టీవీలో ప్రసారమైన రామాయణంలో ఆయన లక్ష్మణుడి పాత్ర పోషించారు. ఈ క్రమంలో ఆదిపురుష్ మూవీని తెరకెక్కించిన విధానాన్ని ఆయన తప్పు పట్టారు.ముఖ్యంగా రావణాసురుడి పాత్రను డిజైన్ చేసిన విధానం అస్సలు బాలేదన్నారు. ఆదిపురుష్ లో రావణాసురుడి పాత్ర కమ్మరి పని చేస్తున్నట్లు చూపించడం గమనార్హం.ఈ విషయంపై ఆయన సీరియస్ అయ్యారు. అసలు తనకు ఈ సినిమా నచ్చలేదన్నారు. వీధుల్లో మాట్లాడుకునే మాటలను ఆంజనేయుడి పాత్రధారితో చెప్పించారన్నారు. ఒక సన్నివేశంలో రావణుడు ఇనుమును కొడుతున్నట్లుగా చూపించారని అది కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. రావణాసురుడు కమ్మరి పనులు చేసేవాడా? అలా అని ఎక్కడ రాసి ఉంది అని ఆయన ప్రశ్నించారు. అసలు ఆదిపురుష్ సినిమాని ఎవరి కోసం తీశారో అర్థం కావడం లేదని అర్థం లేకుండా తీశారని మండిపడ్డారు. రామాయణాన్ని వక్రీకరించేలా ఈ సినిమాని చిత్రీకరించారని ఆయన అన్నారు

# దళపతి విజయ్ లియో ఫస్ట్‌లుక్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ నటిస్తున్న తాజా చిత్రం లియో. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ ఎంట ర్‌టైనర్‌గా తెరకెక్కుతుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం విజయ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు స్టన్నింగ్ అప్‌డేట్ అందించారు. లియో ఫస్ట్ లుక్ లాంఛ్ చేశారు. విజయ్ సుత్తె పట్టుకొని యాక్షన్ మూడ్‌లో స్టిల్ గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. తాజా లుక్ సినిమాపై అంచనాలు మరింత పెంచేస్తుంది. మేకర్స్ ఇప్పటికే లియో నుంచి ఫస్ట్ సాంగ్ నా రెడీ సాంగ్ ప్రోమోను విడుదల చేయగా మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ ప్రాజెక్టులో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన లియో టైటిల్ ప్రోమో గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో తెలుగు, తమిళ ప్రేక్షకులకు సుపరిచితుడైన యాక్షన్ కింగ్ అర్జున్, బాలీవుడ్ యాక్టర్ సంజయ్‌దత్, ప్రియా ఆనంద్, మలయాళ నటి శాంతి మాయాదేవి, మన్సూర్ అలీఖాన్, గౌతమ్ వాసు దేవ్‌మీనన్, మిస్కిన్, మాథ్యూ థామస్, సాండీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అక్టోబర్ 19న లియో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ డైరెక్టర్. ఈ చిత్రాన్ని సెవెన్ స్క్రీన్ స్టూడియోపై నిర్మిస్తున్నారు.

# పాన్ ఇండియా స్టార్లతో పోలిస్తే...

## నా రెమ్యునరేషన్ కొంచెం తక్కువే

## అసలు విషయం బయటపెట్టిన జనసేనాని

సినీ రంగానికి సంబంధించి చాలా విషయాలు బయటకు రావు. అధికారిక సమాచారానికి అనధికారిక సమాచారానికి మధ్య అంతరం ఎక్కువగా ఉంటుంది. భారీ బడ్జెట్ సినిమాలు అని చెప్పినప్పటికీ.. అసలు బడ్జెట్ వేరుగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అదే సమయంలో కలెక్షన్ల ప్రచారంలోనూ ఇలాంటి పరిస్థితే ఉంటుంది. దీంతో.. ప్రముఖ హీరోహీరోయిన్లకు సంబంధించిన పారితోషికం ఎంత? అన్న విషయంపై స్పష్టత ఉండదు. దీనికి సంబంధించిన ఎలాంటి అధికారిక సమాచారం బయటకు రాదు.

ఈ తీరుకు భిన్నంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మాత్రం కాస్తంత ఓపెన్ గా ఉంటారు. ఈ మధ్యన ఆయన మాట్లాడుతూ.. తనకు వచ్చే రెమ్యునరేషన్ గురించి చెప్పుకొచ్చారు. తనను ప్యాకేజీ స్టార్ అంటూ రాజకీయ ప్రత్యర్థులు చేసే ఆరోపణల నేపథ్యంలో వాటిని ఖండిస్తూ.. తాను ఒక రోజు షూటింగ్ చేస్తే రూ.2కోట్లు పారితోషికం ఇస్తారని పేర్కొన్నారు. ఒక సినిమాకు కనిష్ఠంగా 35 నుంచి 45 రోజులు పని చేశారనుకుంటే.. రూ.70-90కోట్ల మధ్య పవన్ పారితోషికం అన్న అంచనాలు వెలువడ్డాయి. త తాజాగా వారాహి విజయయాత్ర నేపథ్యంలో ముమ్మిడివరంలో నిర్వహించిన సభలో ఆయన నోట అనుకోకుండా వచ్చిన ఒక మాట ఆసక్తికరంగా మారింది. ప్రభాస్.. మహేశ్ బాబులు తనకంటే పెద్ద స్టార్లుగా పేర్కొన్నారు. వారిది పాన్ ఇండియా స్థాయిగా పేర్కొన్న పవన్.. జూనియర్ ఎన్టీఆర్.. రాంచరణ్ లది గ్లోబల్ స్థాయిగా పొగిడేశారు.ప్రపంచ వ్యాప్తంగా వారు తెలుసని..తాను మాత్రం గ్లోబల్ స్థాయిలో ఎవరికి తెలియదని చెప్పారు. తనకు ఇగోలు ఉండవన్న పవన్ మిగిలిన మాటలు బాగానే ఉన్నా.. ఒక్క మాటతోనే ఇబ్బందంతా. తన కంటే కూడా వారి పారితోషికాలు ఎక్కువన్న మాట ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ఇప్పటికే తన ఆదాయం గురించి.. పారితోషికం గురించి లెక్కలు చెప్పేసిన నేపథ్యంలో ప్రభాస్.. మహేశ్ బాబు.. జూనియర్ ఎన్టీఆర్.. రాంచరణ్ ల పారితోషికం ఎక్కువన్న విషయాన్ని పవన్ అధికారికంగా చెప్పేసినట్లే. పవన్ మాటల ప్రకారం చూస్తే.. ఈ అగ్ర హీరోల రెమ్యునరేషన్లు భారీగా ఉంటాయన్న విషయం.


# ఫామ్ కొనసాగిస్తున్న స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్



న్యూఢిల్లీ,జూన్22 : భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఈమధ్యే మలేసియా మాస్టర్స్ సూపర్ 500 టైటిల్ గెలిచిన అతను తైపీ ఓపెన్ క్వార్టర్ ÷నైల్‌కు దూసుకెళ్లాడు. 2014 వరల్డ్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం నెగ్గిన టామీ సుగియర్తోపై 21-9, 21-17తో గెలుపొందాడు. మొదటి సెట్‌లో ఇండోనేషియా ప్రత్యర్థి నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురవ్వలేదు. కానీ, రెండో గేమ్‌లో భారత షట్లర్ 4-0తో వెనకబడ్డాడు. అలాగని ఒత్తిడికి లోనవ్వలేదు. అనూహ్యంగా పుంజుకకుని 21-17తో సెట్ గెలుచుకున్నాడు. కేవలం 36 నిమిషాల్లోనే మ్యాచ్ ముగించాడు. సెమీస్ పోరులో అతను ఐదోసీడ్ హాంకాంగ్‌కు చెందిన అంగుస్ కా లాంగ్‌ను ఢీ కొట్టనున్నాడు. మరో భారత ఆటగాడు పారుపల్లి కశ్యప్ ఓటమితో నిష్క్రమించాడు. సూ లీ యాంగ్ 16-21, 17-21తో అతడిపై గెలుపొందాడు. దాంతో, ఈ టోర్నీలో భారత్ నుంచి ప్రణయ్ ఒక్కడే మిగిలాడు. ఈ ఏడాది జోరు మీదున్న ప్రణయ్ ఇండోనేషియా ఓపెన్‌లోనూ సత్తా చాటాడు. సెమీ ఫైనల్ వరకు వెళ్లాడు. కానీ, వరల్డ్ నంబర్ 1 విక్టర్ అక్సెల్‌సెన్ చేతిలో ఓటమిపాలయ్యాడు. దాంతో, 7వ ర్యాంక్ నుంచి 9వ ర్యాంక్‌కు పడిపోయాడు.

# డైమండ్ లీగ్ ఆరో దశ పోటీల్లో అర్హత

## ఫిట్‌నెస్ సాధించిన జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా



న్యూఢిల్లీ,జూన్22 : భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా ఫిట్‌నెస్ సాధించాడు. డైమండ్ లీగ్ ఆరో దశ పోటీల్లో సత్తా చాటేందుకు ఈ వరల్డ్ నంబర్ 1 అథ్లెట్ ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాడు. ఈ విషయాన్ని డైమండ్ లీగ్ పోటీ నిర్వాహకులు ధ్రువీకరించారు. ఈ పోటీల్లో పాల్గొంటున్న జావెలిన్ త్రోయర్స్ జాబితాలో నీరజ్ చోప్రా పేరు కూడా ఉంది. 'డైమండ్ లీగ్ జావెలిన్ త్రో పోటీల్లో నీరజ్ చోప్రా బరిలోకి దిగుతున్నాడు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన జాకుబ్ వ్లదెచ్, జర్మనీ జావెలిన్ త్రోయర్ జులియన్ వెబర్ తో అతను పోటీ పడనున్నాడు' అని నిర్వాహకులు తెలిపారు. లాసాన్నేలో జూన్ 30వ తేదీన డైమండ్ లీగ్ ఆరో దశ పోటీలు మొదల వ్వనున్నాయి. మరోవైపు ఇదే లీగ్‌లో భారత స్టార్ అ÷-లథెట్లు జశ్విన్ అల్డ్రిన్ శ్రీశంకర్‌లు లాంగ్‌జంప్‌లో పోటీ పడనున్నారు. జావెలిన్ త్రోలో సంచలనంగా మారిన నీరజ్ చోప్రాకు భుజానికి గాయం అయింది. ఈ విషయాన్ని అతను ట్విట్టర్ వేదికగా ప్రకటించాడు. ఫిట్‌గా లేకపోవడంతో నేషనల్ ఇంటర్ స్టేట్ సీనియర్ అ÷-లథెటిక్స్ చాంపియన్‌షిప్ నుంచి వైదొలి గాడు. ప్రస్తుతం చోప్రాం పూర్తిగా కోలుకున్నాడు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణంతో నీరజ్ చోప్రా చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి అతడి హవా మొదలైంది. మే నెలలో జరిగిన దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ జావెలిన్‌ను 88.67 మీటర్ల దూరం విసిరి విజేతగా నిలిచాడు. ఈ క్రమంలోనే అతను జావెలిన్ త్రో ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి ఎగబాకాడు.

# రాష్ట్రంలో నాలుగు ప్రాంతాల్లో క్రికెట్ అకాడమీలు

కడప, తిరుపతి, మంగళగిరి, విశాఖపట్నంలలో ఏర్పాటు
క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ దోహదం
ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాల సమీక్షలో సిఎం జగన్



అమరావతి,జూన్22 : రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందని, కడప, తిరుపతి, మంగళగిరి, విశాఖపట్నంలలో క్రికెట్ అకాడమీల ఏర్పాటు దిశగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో నిర్వహించనున్న క్రీడా సంబరాలపై తన క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందని, అంటూ సిఎస్కే సేవలను సమర్థవంతంగా వినియోగించు కోవాలని సూచించారు.. ఈ సందర్భంగా అధికారులు.. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పోటీల నిర్వహణపై వివరాలను సీఎం జగన్‌కు అందించారు. ఈ క్రమంలో ఈ ఆటలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయడానికి ఈ క్రీడా సంబరాలు ఉపయోగపడాలని పేర్కొన్నారు. చక్కటి స్ఫూర్తిని నింపేలా ఆటల పోటీలు సాగాలి. పోటీలకు వచ్చే క్రీడాకారులకు మంచి భోజనం సహా ఇతర సదుపాయాలు అందేలా చూడాలి. పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలి. రాష్ట్రానికి చెందిన ప్రముఖ క్రీడాకారులు అంతా ఈ పోటీల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్రంలో క్రికెట్ సహా ఇతర క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. విశాఖపట్నంలో మరో అత్యాధునిక క్రికెట్ స్టేడియం దిశగా అడుగులు వేయాలి. ఇది సాకారం అయ్యాక ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న వైయస్సార్ స్టేడియంను.. క్రీడలకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా తీర్చిదిద్దేదిశగా ముందడుగులు వేయాలి. ఈ ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలని జగన్ అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుండి మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని గత సమీక్షలో సిఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. ఇందుకు గాను గ్రామ, మండల స్థాయిల్లో అనువైన క్రీడా ప్రాంగణాలు, మైదానాలను గుర్తించి వాటిని వివిధ క్రీడల నిర్వహణకు వీలుగా అన్ని విధాలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. అంతే గాక ఈ క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు వీలుగా గ్రామ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యే విధంగా ప్రోత్సాహించాలని సూచించారు. గ్రామ స్థాయిలో యువజన సంఘాలను భాగస్వాములను చేసే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ చూపించాలని సూచించారు. అవసరం అయితే జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు గ్రామాల్లో పర్యటించి క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను వివరించి అవగాహనా కార్యక్రమాలను రూపొందించాలని పిలుపునిచ్చారు.

# విండీస్ కెప్టెన్ షై హోప్ అరుదైన రికార్డు

## నేపాల్‌పై సెంచరీతో కోహ్లీ రికార్డు బ్రేక్



న్యూఢిల్లీ,జూన్22 : వెస్టిండీస్ కెప్టెన్ షై హోప్ వన్డేల్లో అరుదైన ఘనత సాధించాడు. వరల్డ్ కప్ క్వాలిఫయిర్స్ మ్యాచ్ లో నేపాల్‌పై రికార్డు సెంచరీ బాదాడు. దాంతో అతను భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు కొట్టాడు. వన్డేల్లో వేగంగా 15 సెంచరీలు కొట్టిన మూడో ఆటగాడిగా హోప్ రికార్డుల్లోకి ఎక్కాడు. 105 ఇన్నింగ్స్‌ల్లో ఈ విండీస్ కెప్టెన్ ఈ ఫీట్ సాధించాడు. విరాట్ మాత్రం 106 ఇన్నింగ్స్‌ల్లో 15 శతకాలు కొట్టాడు. అంతేకాదు వరల్డ్ కప్ క్వాలిఫయిర్స్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ కొట్టిన తొలి క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన నేపాల్ బౌలింగ్ ఎంచుకుంది. దాంతో, బ్యాటింగ్‌కు వచ్చిన విండీస్ కెప్టెన్ ÷ హోప్(132 129 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సలు), నికోలస్ పూరన్(115 94 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సలు)తో కలిసి నేపాల్ బౌలర్లను ఉతికారే శాడు. వీళ్లిద్దరూ సెంచరీ కొట్టడంతో వెస్టిండీస్ 7 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఒకప్పటి వరల్డ్ చాంపియన్లు వెస్టిండీస్, శ్రీలంక జట్లు ఈ ఏడాది వరల్డ్ కప్ క్వాల్గి÷యైర్ కోసం పసికూనలతో పోటీ పడుతున్నాయి. క్వాల్గి÷యైర్స్ పోటీల్లో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు వరల్డ్ కప్‌కు అర్హత సాధిస్తాయి. ఈ ఏడాది భారత గడ్డపై అక్టోబర్ 5న వరల్డ్ కప్ మొదలవ్వనుంది. 2011లో ఎంఎస్ ధోనీ సారథ్యంలో ట్రోఫీ గెలిచిన విషయం తెలిసిందే. ఈసారి కూడా భారత జట్టు కప్పు కొట్టాలనే పట్టుదలతో ఉంది.

# శాఫ్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్

## తొలి మ్యాచ్‌లో చిత్తుగా ఓడిన పాక్



బెంగళూరు,జూన్22 : దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (శాఫ్) చాంపియన్‌షిప్‌లో భారత జట్టు తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ.. టోర్నీలో ఘనమైన బోణీ చేసింది. తిరుగులేని ఫేవరెట్‌గా బరిలో దిగిన భారత్ బుధవారం జరిగిన గ్రూప్ 'ఎ'లో తమ ప్రారంభ మ్యాచ్‌లో 4-0తో పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించింది. కెప్టెన్ సునీల్ ఛెత్రి హ్యాట్రిక్ గోల్స్‌తో అదరగొట్టగా, సబ్‌స్టిట్యూట్ ఆటగాడు ఉదాంత మరో గోల్ చేశాడు. ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించిన ఛెత్రి సేన చివరి వరకూ దానిని కొసాగించింది. పాకిస్థాన్ ఒకింత ప్రతిఘటించినా ఒక్క గోల్ కూడా చేయలేకపోయింది. 10వ నిమింలోనే ఫీల్డ్ గోల్ చేసిన ఫార్వర్డ్ ఛెత్రి.. ఆరు నిమిషాల తర్వాత పెనాల్టీ ద్వారా మరో గోల్ సాధించడంతో భారత్ 2?0తో ఆధిక్యంలో నిలిచింది. ఇదే స్కోరుతో ప్రథమార్థాన్ని ముగించింది. ద్వితీయార్థంలో మనోళ్లు మరింత చెలరేగగా.. 74వ నిమిషంలో ఛెత్రిని ప్రత్యర్థి డిఫెండర్లు బాక్సులో పడదోయడంతో భారత్‌కు పెనాల్టీ కిక్ లభించింది. దీన్ని గోల్‌గా మలిచిన ఛెత్రి హ్యాట్రిక్ సాధించాడు. ఇక 81వ నిమిషంలో ఉదాంత సింగ్ ఫీల్డ్ గోల్ చేయడంతో భారత్ ఆధిక్యం మరింత పెరిగింది. అదే ఆధిక్యంతో మ్యాచ్‌ను ముగించింది. శనివారం జరిగే రెండో మ్యాచ్‌లో నేపాల్‌తో భారత్ తలపడనుంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com